# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కాకినాడ | సంపుటి:01 | సంచిక:22 | ఆదివారం | జనవరి 26, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




లోపలి పేజీలో

**వెల్లువెత్తిన ప్రజా వినతులు..పరిష్కారం దిశగా చర్యలు**
**ప్రజాక్షేత్రంలో బిజిబిజీగా ఎమ్మెల్యే బడేటి చంటి**



## రాజకీయాల నుంచి తప్పుకుంటే నాపై కేసులు ఎందుకు తొలగిస్తారు : విజయసాయిరెడ్డి

విజయసాయి రెడ్డి రాజీనామాకు ఆమోదం:

-జగన్‌తో మాట్లాడాకే రాజీనామా


-వెన్నుపోటు పాలిటిక్స్ చేయలేను

- విజయసాయిరెడ్డి

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడా. ఆ తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. వెన్నుపోటు వ్యాపారాలు, వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు. రాజకీయాల నుంచి కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారు. నేను అబద్ధం చెప్పడం లేదు. నా మీద ఎలాంటి ఒత్తిడి లేదు. ఏదైనా ఉంటే ధైర్యంగా ఎదుర్కొనే తత్వం నాది. కేసులకో, ఎవరికో భయపడే వ్యక్తిని కాదు. భయమనేది నా బ్లడ్ లోనే లేదు. పదవికి న్యాయం చేయడం లేదని భావించి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను.

-విజయసాయిరెడ్డి

# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం



-రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు

-గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నాము

-ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది

-అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించాం

-పెట్టుబడులకు నెట్వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడింది

-వ్యవస్థలను విధ్వంసం చేసినవాళ్లు మాపై విమర్శలా?

-దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:

విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నాం. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. దావోస్ పర్యటన విజయవంతమైంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయి. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం గా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్ర బాబు చెప్పారు. దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు.

భారత్ నుంచి దావోస్ వెళ్లాలనే నిర్ణయం నాదే

దావోస్ నాకు కొత్త కాదు. ఈ దేశంలో మొదటిసారి దావోస్ కి వెళ్లాలని నిర్ణయించిందింది నేనే. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. 1997 నుంచి దావోస్ క్రమం తప్పకుండా వెళ్లాను. 1991లో ఆర్థిక సంస్కరణలు రాగా 1995లో ఇంటర్నెట్ విప్లవం వచ్చింది. మొదట్లో దావోస్ కి వెళ్లేప్పుడు మాకు చాలా ఇబ్బందులు వచ్చేవి. హైదరాబాద్ అని చెప్తే...ఏ హైదరాబాద్..పాకిస్తాన్ లోదా అని అడిగేవారు. పెట్టుబడులు పెట్టమని అడిగితే ...హైదరాబాద్ కి ఎలా రావాలని అడిగేవారు. అప్పట్లో అలా ఉండేది పరిస్థితి. దావోస్ వచ్చేందుకు మన దేశ రాజకీయ నాయకులు పెద్దగా ఇష్టపడేవారు కాదు. దావోస్ అంటే డబ్బున్నవాణ్ణే సమావేశమవుతారు...మనం వెళితే రిచ్ గా భావించి ఓట్లు పడవని భయపడేవారు. నా తర్వాత కర్ణాటక నుంచి ఎస్ ఎం కృష్ణ వచ్చారు. నాకూ ఆయనకు పోటీ ఉండేది. ఆయన బెంగుళూరు గురించి నేను హైదరాబాద్ గురించి ఎక్కువగా ప్రమోట్ చేసేవాళ్లం.

మిగతా 2లో



## పిల్లలపై రాజకీయాలు చేయొద్దు.. వారి రక్షణ మా బాధ్యత - మంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ

ప్రభుత్వ ప్రత్యేక బాలికల సదన్ ఘటనను ప్రతిపక్షాలు రాజకీయం చేయడం దురదృష్టకరమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చిన్న పిల్లలపై రాజకీయాలు చేయొద్దని అన్నారు. ప్రతిపక్షాలు తమపై బురద జల్లుతున్నాయని విమర్శించారు. విశాఖలోని జువైనల్ హోమ్‌ను మంత్రి అనిత సందర్శించారు. పలు కేసుల్లో చిక్కుకుని కుటుంబాలకు దూరంగా ఉంటున్న బాలికలపై లేనిపోని దుష్ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేయడం మానుకోవాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.వసతి గృహం సిబ్బంది తమను వేధిస్తున్నారని బాలికలు చేసిన ఆరోపణల నేపథ్యంలో వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. బాలికలతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో



## కనకదుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రామచంద్ర మోహన్ శనివారం జగన్మాతను దర్శించుకున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి శనివారం వచ్చిన ఆయనకు డిప్యూటీ ఈవో రత్నరాజు, ఇతర ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామచంద్రకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేష వస్త్రాన్ని అందజేశారు.

మంత్రితో మర్యాదపూర్వక భేటీ...

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని తాడేపల్లిలో రామచంద్ర మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి ఆయన పుష్పగుచ్చాలిచ్చారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రామచంద్రకు ఈ సందర్భంగా ఆనం శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

2



## త్వరలోనే టిడ్కో ఇళ్ల ప్రవేశాలు: టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్

## రక్షణ రంగంలో భారత్, ఇండోనేసియా పరస్పర సహకారం: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ:రక్షణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత పెంచుకోవాలని భారత్, ఇండోనేసియా నిర్ణయించుకున్నాయని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ, పంపిణీ విభాగాల్లో ఇరుదేశాలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని ఆయన వెల్లడించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో భేటీ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు."భారతదేశ తొలి గణతంత్ర దినోత్సవానికి ఇండోనేషియానే ముఖ్య అతిథి. ఈసారి 75వ గణతంత్ర దినోత్సవానికి కూడా ఆ దేశమే ముఖ్య అతిథిగా హాజరవుతుండటం గర్వకారణం. ఇది ఒక చారిత్రక ఘట్టం. అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను నేను భారత్‌లోకి స్వాగతం పలుకుతున్నా" అని ఆయన పేర్కొన్నారు. పరస్పర సహకార భావనపై తామిద్దరం సమావేశంలో చర్చించినట్లు మోదీ తెలిపారు."ఆసియాన్ కూటమిలో భారత్‌కు కీలకమైన మిత్రదేశం ఇండోనేసియా. ఇండో పసిఫిక్ ప్రాంతంలోనూ ఇండోనేషియాకు భారత్ చాలా ప్రాధాన్యతను ఇస్తుంది. ఆ సముద్ర జలాల్లో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా అన్నిదేశాల నౌకల రాకపోకలు జరగాలనేది ఇరుదేశాల అభిమతం" అని భారత ప్రధాని చెప్పారు. చైనాను ఉద్దేశించి పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ కూటమిలోకి ఇండోనేసియా చేరికకు భారత్ మద్దతు తప్పకుండా ఉంటుందన్నారు."ప్రంబానన్ హిందూ ఆలయ పరిరక్షణకు సాయం చేస్తాం. సముద్ర జలాల్లో భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఉగ్రవాదాన్ని నిరోధించడం, తీవ్రవాద సంస్థలను నిర్వీర్యం చేయడం, నేర దర్యాప్తు, రెస్క్యూ విభాగాల్లో నైపుణ్యాల పెంపు వంటి అంశాలపై భారత్, ఇండోనేషియా పరస్పర సహకారాన్ని అందించుకోనున్నాయి. వీటికి సంబంధించిన ఒప్పందాలపై ఈరోజు సంతకాలు జరిగాయి" అని భారత ప్రధాని ప్రకటించారు. రెండు దేశాలకు చెందిన విపత్తు నిర్వహణ విభాగాలు కలిసి అభ్యసన విన్యాసాలు చేస్తాయన్నారు."గత కొన్నేళ్లలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం గణనీయంగా పెరిగింది. గతేడాది అది 30 బిలియన్ డాలర్లను దాటింది" అని ఆయన చెప్పారు. "ఫిన్ టెక్, ఆర్టిఫీషియల్ ఇంటెలీజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి విభాగాల్లో భారత్, ఇండోనేషియా సహకరించుకుంటాయి.

మిగతా 2లో


## కావలెను

ఐదు ఎడిషన్ లతో నవ్యాంధ్రప్రదేశ్
ప్రజల ఆశయాలకు అనుగుణంగా
అడుగులు వేస్తూ అనేక అడ్డంకులు అధిగమిస్తూ
నిత్య నూతన కథనాలతో
మీ ముందుకు వస్తున్న ప్రజాభూమి దినపత్రిక కు
రాయలసీమ,ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి,
నెల్లూరు రీజనల్ బ్యూరో ఇంచార్జ్ లు కావలెను.
అనుభవం, ఆసక్తి ఉన్న వారు మాత్రమే సంప్రదించండి...

95021 16677

No Mediation...
Direct contact only Management

ఆదివారం
జనవరి 26
2025

ప్రజాభూమి

## పందుల స్వైరవిహారంతో ప్రజల ఇక్కట్లు

ఎన్టీఆర్ జిల్లా ప్రజాభూమి ప్రతినిధి,జి, కొండూరు

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామంలో గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లే 7 వార్డ్ దారిలో పందులు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నాయి.కాళీ స్థలంలో పేరుకుపోయిన మురుగు నీరు-చెత్త వలన పందుల చేరడంతో దుర్వాసన వెలువడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పందుల కారణంగా దోమలు కూడా



విపరీతంగా పెరుగుతున్నాయని, వీటివలన సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు.పందులు ఇళ్లలోకి చొరబడి పిల్లలను గాయపరుస్తున్నాయని వాపోతున్నారు.అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ కు వచ్చే-వెళ్లే వారు రోగులను పందులు ఇబ్బంది పెడుతున్నాయని,పందులు పెంపకం దారులు దగ్గర పందులు పెంచుకోకుండా, కాళీ స్థలం లో వదిలి వెళ్లిపోయారని ఈ విషయమై ఉన్నత అధికారులు స్పందించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ లో ఏముందని ప్రశ్నించిన ఎస్ ఎం కృష్ణ ఆ తర్వాత.... ఏపీ సీఎం తో కలిసి పనిచేస్తానని స్వయంగా చెప్పారు. ఒకప్పుడు హైదరాబాద్ ప్రమోట్ చేశావు...ఇప్పుడు ఏపీకి ప్రమోట్ చేస్తున్నావు కదా అని మొన్నటి దావోస్ పర్యటనలో బిల్ గేట్స్ నన్ను అడిగారు.

**నాడు ఐటీ – నేడు ఏఐ**

నేను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నాను. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నాను. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో నేను పాల్గొన్నాను. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు , 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారు. మంత్రులు లోకేష్, భరత్ ...33 మీటింగ్స్ లో పాల్గొన్నారు. 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి లోకేష్ హాజరయ్యారు. ఒక యూన్ హ్యాబిటెడ్ యునైటెడ్ నేషన్స్ అండర్ సెక్రటరీ మీటింగ్ జరిగింది. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ , ఏఐ గురించి చర్చించాము. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశాను. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించాము. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించాము. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టాం.

**పెట్టుబడులకు స్వర్గధామం**

ఏపీరాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈ సారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హోల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రం గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారు చేయాలని ప్రణాళిక సిద్ధం చేశాము.

**ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్**

భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుధీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే . సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ...2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు...ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు. 2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగు వారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

**విధ్వంసం నుంచి వికాశం వరకూ**

ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానిఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.. రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15% వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నాము.

**వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని నేను ప్రశ్నిస్తున్నాను. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. ప్రజలకు నష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉంది. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారు. కానీ వారి మీద కేసలు పెట్టి వేధించారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారు. వీళ్ల అరాచకం చూశాక మన ఏపీకి ఎవరు వస్తారు చెప్పండి. నాయకుడిపై నమ్మకం లేకనే నేతలు వారి దారి వారు చూసుకుంటున్నారు.

# రాజకీయాల నుంచి తప్పుకుంటే నాపై కేసులు ఎందుకు తొలగిస్తారు : విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ:రాజ్యసభ సభ్యత్వానికి వైఎస్సార్సీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేసినట్లు చెప్పారు. దీనిని రాజ్యసభ ఛైర్మన్ ఆమోదించారని తెలిపారు. ఇక రాజకీయాల నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. తన లాంటి వాళ్లు వెయ్యిమంది పార్టీని వీడినా జగన్‌కు ప్రజాదరణ తగ్గదని విజయసాయిరెడ్డి అన్నారు. లండన్‌లో ఉన్న జగన్‌తో ఫోన్‌లో మాట్లాడి అన్ని వివరించానని ఆ తర్వాతే తాను రాజీనామా పత్రం సమర్పించినట్లు చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకున్నాక రాజకీయాలపై మాట్లాడటం తగదని పేర్కొన్నారు. ఇక ప్రాథమిక సభ్యత్వం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో తనకు తెలిసి ఏరోజూ అసత్యాలు చెప్పలేదని వ్యాఖ్యానించారు.'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాకినాడ సీపోర్ట్స్ కేసు పెట్టారు. నాకు లుకౌట్ నోటీసు ఇచ్చారు ఏ-2గా చేర్చారు. ఇంతవరకు నన్ను సీఐడీ వాళ్లు పిలవలేదు. వ్యాపార లావాదేవీలు లేవని చెప్పా. నాపై చేసిన ఆరోపణలన్నీ తప్పు అని చెప్పా. కేవీ రావు చెప్పేది నిజమైతే ఆయన పిల్లలపై ప్రమాణం చేసి చెప్పమనండి. నేను నిజంగా విక్రాంత్‌రెడ్డిని ఆయన వద్దకు పంపించానన్న విషయంపై ప్రమాణం చేయమనండి. నాకు కాకినాడ సీపోర్టు విషయంగా ఏరోజు నాకు ఎవరూ చెప్పలేదు. కేసు పెట్టిన తర్వాతే నాకు కూడా విషయాలన్నీ తెలిశాయని' విజయసాయిరెడ్డి వివరించారు.'మా వియ్యంకుడు నా క్లాస్‌మేట్ తర్వాత ఆయన వ్యాపార రంగంలోకి వెళ్లారు. నేను చార్టెడ్ అకౌంట్‌గా వెళ్లా. మళ్లీ నేను నా కుమార్తె వివాహం అయ్యాకే ఆయనతో కలిశా. ఆయన వ్యాపార లావాదేవీలు నాతో ఏరోజూ చర్చించరు. నా వియ్యంకుడి వ్యాపారాల గురించి నాకు ఏమాత్రం తెలియదు. దయచేసి వార్తలు వార్తలుగానే ఇవ్వండి. అసత్య ప్రచారాలు చేయవద్దు. కేసుల మాఫీ కోసమే నేను రాజకీయాల నుంచి తప్పుకున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే నాపై కేసులు ఎందుకు తొలగిస్తారని' విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

**విజయసాయిరెడ్డి రాజీనామాకు ఆమోదం:** విజయసాయిరెడ్డి రాజీనామాకు ఆమోదం లభించింది. విజయసాయిరెడ్డి రాజీనామాను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆమోదించారు. ఈ మేరకు విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయినట్లు బులిటెన్ విడుదల చేశారు.

# పిల్లలపై రాజకీయాలు చేయొద్దు.. వారి రక్షణ మా బాధ్యత

మొదటిపేజీ తరువాయి

బాలికలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని అనిత వెల్లడించారు. బాలికలు వసతి గృహం గోడదూకి బయటకు వచ్చిన నేపథ్యంలో పటిష్ట రక్షణ ఏర్పాట్లు చేశామని చెప్పారు. బాలికలు చేసిన ఆరోపణలపై ఇప్పటికే ఆమె నివేదిక కోరారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

**పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే:** జువైనల్ హోమ్‌లో మొత్తం 56 మంది బాలికలు ఉన్నారని మంత్రి అనిత తెలిపారు. వాళ్లు చదువుతో పాటు వివిధ రంగాల్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. కొంతమంది మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, వారిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పిల్లలను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదని దీన్ని ఎవరో గుర్తు చేయాల్సిన అవసరం లేదని మంత్రి మండిపడ్డారు.తమ బాధ్యత తమకు తెలుసని, ఏ సమస్య అయినా పరిష్కారం తామే చూస్తామని మంత్రి అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్య తిరిగి రాకూడదని ఈ రోజు బాలికల సదన్‌ను సందర్శించినట్లు వివరించారు. దీనిపై వైఎస్సార్సీపీ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 5 సంవత్సరాలు ఆ పార్టీ నేతలు అబద్ధాలతో గడిపేశారని ఇప్పుడు కూడా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని తప్పు చేసిన వాళ్లకు కచ్చితంగా శిక్ష పడుతుందని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ నేతలు గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచేశారని మంత్రి అనిత విమర్శించారు.

# త్వరలోనే టిడ్కో ఇళ్ల ప్రవేశాలు: టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



పూర్తి నివాసయోగ్యంగా టిడ్కో గృహాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది జూన్ నాటికి లబ్ధిదారుల చేతికి ఇంటి తాళాలు ఇస్తామని టీడ్కో చైర్మన్ వేములపల్లి అజయ్ కుమార్ పేర్కొన్నారు. బ్యాంకు ఇబ్బందులను సైతం పరిష్కరించి త్వరలోనే టిడ్కో గృహప్రవేశాలను లబ్ధిదారులతో చేయించనున్నట్లు ఆయన ప్రకటించారు. విజయవాడ రూరల్ పరిధిలోని జక్కంపూడిలో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిర్మాణం ప్రారంభించి సగంలో ఉన్న టిడ్కో గృహాలను ఆయన శనివారం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిడ్కో లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం భారీ నజరానా ఇస్తోందని చెప్పారు. బ్యాంకుల ద్వారా రుణం మంజూరైన లబ్దిదారులకు వాయిదాలు కట్టాలని బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్న సందర్భంలో వారు కట్టాల్సిన వాయిదాలు డిసెంబరు వరకు కలిపి రూ.150కోట్లు ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేలా గతంలో చంద్రబాబు నాలుగున్నర లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారని, రూ.39వేల కోట్లతో జర్మనీ టెక్నాలజీతో ఈ నిర్మాణం చేశారని గుర్తు చేశారు. మౌలిక వసతుల కల్పన చేయాల్సిన సమయంలో ఎన్నికలు వచ్చాయని, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు ఆపేసిందన్నారు. నాలుగున్నర లక్షల మంది లబ్దిదారులు ఉంటే 2.60 లక్షల మందికే ఇళ్లు కేటాయించారని, వాటికి కూడా నిధులు ఇవ్వకుండా, కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపేశారన్నారు.

వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ప్రజా ధనం వృధా అయ్యిందన్నారు. జగన్ ప్రభుత్వం మాట నిల పెట్టుకుని ఉంటే.. టిడ్కో ఇళ్లు కలకల్లాడి ఉండేయన్నారు. జక్కంపూడితో పాటు అన్ని ప్రాంతాల్లోనూ టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్నామన్న ఆయన ఇటీవల చంద్రబాబు సమీక్ష చేసి పనులు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. 4500కోట్లు హడ్కో రుణం కూడా మంజూరు చేయించారని, జూన్ నాటికి కొన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామని ప్రకటించారు. మౌలిక వసతులను పూర్తి చేసి నివాస యోగ్యంగా మారుస్తామన్నారు. ఇళ్లు ఇవ్వకుండా లబ్ధిదారుల పేరుతో బ్యాంకు రుణాలు కూడా గత ప్రభుత్వం తీసుకుందని, వాయిదాలు కట్టే విషయంలో బ్యాంకులతో మాట్లాడి వెసులుబాటు కల్పిస్తామన్నారు.150కోట్లు బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయం తీసుకుందని, టిడ్కో ఇళ్ల కోసం స్థలాలు ఇచ్చిన రైతలకు కూడా గత ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదన్నారు. ఈ అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి రైతులకు విడతల వారీగా డబ్బులు చెల్లిస్తామన్నారు. పనులు వేగవంతం చేసేలా కాంట్రాక్టర్లతో కూడా మాట్లాడుతున్నామని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను కూడా వారికి చెల్లిస్తామని హామీ ఇచ్చారు.టిడ్కో ఇళ్ల లబ్దిదారులు త్వరలోనే గృహ ప్రవేశాలు చేస్తారని, నిర్మాణంలో ఉన్న బ్లాక్ ల ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామన్నారు. రూ.50 వేలు, లక్ష చొప్పున టిడ్కో లబ్దిదారులు చెల్లించగా, ఇతర సొమ్ము బ్యాంకుల నుంచి రుణం ఇచ్చేలా అప్పట్లో ఒప్పందాలు జరిగాయని, నిజమైన లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. 300 చ.ద అడుగుల ప్లాట్ల విషయంలో గోల్ మాల్ జరిగిందని, వాటిని పూర్తిస్థాయిలో పరిశీలిస్తామన్నారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు జనసేన నేతలు అక్కల గాంధీ, అమ్మిశెట్టి వాసు, ఇతరులున్నారు.

# రక్షణ రంగంలో భారత్, ఇండోనేసియా పరస్పర సహకారం

మొదటిపేజీ తరువాయి

వైద్యం, ఆహార భద్రతా రంగాలకు సంబంధించిన ఆధునిక సాంకేతికతను ఇండోనేషియాకు భారత్ అందిస్తోంది" అని మోదీ తెలిపారు."ఇండోనేషియాలోని బోరోబుదుర్‌లో బౌద్ధ దేవాలయం ఉంది. అక్కడున్న ప్రంబానన్ హిందూ ఆలయం పరిరక్షణకు కూడా భారత్ సహాయాన్ని అందిస్తుంది" అని ప్రధాని వెల్లడించారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఆదివారం రోజు దిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రబోవో సుబియాంటో హాజరవుతారు.

# జనం మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే వసంత

## జనం-మనం,మనం జనం అనే నినాదంతో ఎమ్మెల్యే వసంత పాలన!

## మైలవరం నియోజకవర్గం పాలించేవాడు ఒక్కడే ఉండాలి..... అది వసంతై ఉండాలి!

## పలువురు నియోజవర్గ ప్రజల హర్షం!




ఎన్టీఆర్ జిల్లా ప్రజాభూమి ప్రతినిధి, బి. నాగేశ్వరావు,జి.కొండూరు

మైలవరం నియోజకవర్గాన్ని శాసించేవాడు పాలించేవాడు ఒక్కడే ఉండాలని అది ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఒక్కడే అని పలువురు నియోజవర్గ ప్రజలు బహిరంగంగానే చెబుతుండటం విశేషం!ఇప్పుడు వరకు నియోజకవర్గంలో చాలామంది ఎమ్మెల్యేలు గా.....మంత్రులుగా పోటీ చేసి ఉన్న... తక్కువ వ్యవధిలోనే నియోజవర్గానికి వచ్చి పోటీ చేసి మొదట విడతనే ఎమ్మెల్యే గా గెలుపొంది,అతి తక్కువ కాలంలో నియోజకవర్గ ప్రజలకు దగ్గరేనా...... నాయకుడు ఎవరైనా ఉన్నారంటే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ చెప్పుకోవచ్చు.ఏమాత్రం స్వార్థం....లేకుండా....ఏమాత్రం కార్యకర్తలపై...చిన్నచూపు చూడకుండా ప్రజల వద్దకు వెళ్లి పాలన అందించే నాయకుడు వసంత కృష్ణ ప్రసాద్ గా చెప్పుకోవచ్చు.గతంలో అయినా.... ఇప్పుడైనా నిత్యం ప్రజల కోసం పాలన చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ అని పలువురు నియోజకవర్గ ప్రజలుఅభిప్రాయపడుతున్నారు.

నియోజవర్గంలో అవినీతికి తావు లేకుండా కుల-మత వర్గ బేదాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించే విధానములో గాని,అభివృద్ధి అనే నినాదంతో పాలన చేసే నాయకుడు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గా చెప్పుకోవచ్చు.జనం బాగుంటే......మనం బాగుంటామని సిద్ధాంతాన్ని నమ్మి... ప్రజల కోసం పాలన చేసే నాయకుడు ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గా చెప్పుకోవచ్చు.మైలవరం నియోజవర్గంలో పార్టీ కార్యక్రమాలను తూచ-తప్పకుండా నిర్వహిస్తూ,నియోజవర్గ సమగ్రభివృద్ధికి కృషి చేయడమే తన ధ్యేయంగా ఎమ్మెల్యే వసంత పాలన అందిస్తున్నారని పలువురు నియోజవర్గ కార్యకర్తలు,ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# పట్టా ఇచ్చిన భూమి చూపించడం లేదు




ప్రజాభూమి పలాస

వజ్రపు కొత్తూరు మండలం కు ఒంకులూరుర గ్రామానికి చెందిన మాజీ సైనికుడు గుంటు బాబాయ్య కు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 3 ఎకరాల భుపట్టా ఇచ్చారు పలాస తాలూకా సర్వే నెంబర్164/p లో 1983లో పట్టా అందుకున్న సైనికుడు అతని భార్య కొంతకాలానికి చనిపోయారు నేటికీ ఆ స్థలాన్ని అధికారులు చూపించలేదని తమ కుమారుడు శనివారం మీడియాకు తెలియజేశారు ఆ భూమి కోసం తన యొక్క తల్లిదండ్రులు ఎం ఆర్ ఓ ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి ప్రాణాలు విడిచారని తన కుమారుడు ఆరోపణ చేశాడు.

# పలాసలో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి పలాస

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్భయంగా నిజాయితీగా ఓటు వేయాలని హితవు పలికారు కళాశాల నుంచి కాశిబుగ్గ బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు



అక్టోబరు,



ప్రజాభూమి



# ఓటు హక్కు పై అవగాహన అందరికీ కల్పించాలి మేయర్ రాయల భాగ్యలక్ష్మి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




ఓటు హక్కు పై అవగాహన అందరికీ కల్పించాలని, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మేయర్ రాయన భాగ్యలక్ష్మి కార్పొరేషన్ సిబ్బందితో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఓటు వేయడం అందరి బాధ్యతని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ యువ ఓటర్లుగా వారి పేర్లను నమోదు చేయించుకోవాలని, ఓటర్ల నమోదు ప్రక్రియ గురించి ప్రతి ఒక్కరికి తెలియటం ఎంతో ముఖ్యమైనదని, వీటి గురించి అవగాహన కల్పించడమే కాకుండా ఓటు ప్రాముఖ్యతను వాళ్ళకి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ, సూపరింటెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, మేనేజర్ ఏ యూ బి శర్మ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ లక్ష్మీశ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మీశను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు అభినందించారు.

## ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### ప్రధానోపాధ్యాయులు- భీమరాజు

ప్రజాభూమి, కామవరపుకోట



యువత యువకులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అన్నారు ఏలూరు జిల్లా కామవరపు కోట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులచే వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించియున్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వారు ఇచ్చిన ప్రశంసా పత్రములను, మరియు బహుమతులను ప్రధానోపాధ్యాయులు వారు ఉమ్మడి భీమరాజు మరీదు హేమ సర్వ శ్రీ వైష్ణవి, ఎర్రావుల శ్రావణి, షేక్ బషీరా, చవల లక్ష్మీ సౌజన్య, దొప్పసాని వరలక్ష్మి, షేక్ రెహమాన్, సాయి లోహిత్ అను విద్యార్థులకు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిరుదు గడ్డ నాగేశ్వరరావు, ప్రసాద్, ప్రియాంక, దేవ ప్రియ, సచివాలయ సిబ్బంది సాయి, పుష్పవతి, సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమరాజు గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ చాలా గొప్పది కాబట్టి అందరూ వాటర్ గా నమోదు చేసుకుని ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్యమని కాపాడాలని తెలిపారు

## యర్రవరంలో పశు ఆరోగ్య శిబిరం...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మడలం లోని యర్రవరం గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీరుకొండ సత్యనారాయణ టిడిపి సీనియర్ నేత బస్వా ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైరాల కనకారావులు హాజరయ్యారు . ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ మజ్జుష మాట్లాడుతూఈ పశు ఆరోగ్య శిబిరంలో 200 మేకలకు నట్టాల నివారణ మందులు,15 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స 8 పశువులకు చూడి పరీక్షలు,15 అనారోగ్య పశువులకు వైద్యం. లెగ దూడలకు పెద్ద పశువులకు నట్టల మందులు పంపిణీ చేపట్టారు.పశు వైద్యాధికారి డాక్టర్ మంజూష వెటర్నరీ అసిస్టెంట్ పద్మలత వంశీ అనిత సురేష్ పలువురు రైతులు పాల్గొన్నారు

## ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్నకాకినాడ ఆర్డీఓ ఎస్ మల్లిబాబు...




ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఆర్డీవో ఎస్. మల్లిబాబు ఉత్తమ ఆర్వోగా అవార్డు స్వీకరించారు. ఉత్తమ ఎన్నికల డిప్యూటీ సీ ఈ ఓ గా , కాకినాడ అర్బన్ తహసీల్ధార్ జితేంద్ర ఎన్నికలలో ఉత్తమ సేవలు అందించే అందించిన అధికారిగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్ చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లో వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గండేపల్లి తాసిల్దార్ వారి కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు వాటర్ల అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సిటిజన్ ఓటర్ల కు సన్మనం, కొత్త ఓటర్ల కు ఓటు కార్డు లు అందించారు. ఈ కార్యక్రమంలో ముగ్గులు పోటీలు ఏర్పాటు చేసి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ దివ్యభారతి, వీఆర్వోలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది..ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం..

### యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు.



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రజాస్వామ్య పురోగమణానికి ఓటు పునాది వంటిదని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అమ్ములమైనదని ప్రజాస్వామ్య సామాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాదనం ఓటు హక్కు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్త శుద్ధితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటువంటి ప్రభావం లేకుండా దేశాన్ని ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టడంలో ఎన్నికల వ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు. 1950వ సంవత్సరంలో ఏర్పాటైన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజైన జనవరి 25వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అనందదాయకమన్నారు. పౌరులను చైతన్యవంతులను చేసి ఓటర్లుగా నమోదు చేసే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ పేరులను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడం ద్వారా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో భాగస్వామ్యులు కావాలన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు హక్కును పొందలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్లగా నమోద్కై ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై స్థిరమైన విశ్వాసం కలిగి స్వచ్ఛ న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఎన్నికలలో జాతి కుల మతాలకు తావులేకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటర్లగా పేర్లను నమోదు చేసేకునేలా ప్రజలలో అవగాహన కల్పించేందుకు యువత కృషి చేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. కార్యక్రమం లో విజయవాడ ఆర్‌డివో చైతన్య, ఎన్ఎస్ఎస్ స్టేట్ చంద్రమౌళి, జిల్లా కో- ఆర్డినేటర్ కె. రమేష్, ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ బి. యుగ్రంధర్, పోర్మం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో- ఆర్డినేటర్ అరవ రమేష్ వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్లకార్డు ప్రదర్శించి ర్యాలీలో పాల్గొన్నారు.

# ఏలూరు లో ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు..

### 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి.. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు

ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శనివారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో "జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని" పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి, జిల్లా అధికారులు,విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్య దేశం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని,ఓటు హక్కు కు ఉన్న విలువ ను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని తెలిపారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ద్వారా సమర్ధ వంతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2011 సం. లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సంవత్సరం 15 వజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 16,37,555 ఓటర్లుగా నమోదయి వున్నరన్నారు. వీరిలో 7,99,283 మంది పురుషులు,8,38,146 మంది మహిళలు,126 మంది థర్డ్ జండర్ ఉన్నారన్నారు. అదేవిధంగా 2024 తుది ఓటర్ల జాబితా నాటినుంచి 2025 తుది ఓటర్ల జాబితా సవరణ నాటికి 18-19 వయస్సు గల యువ ఓటర్లు 24,735 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, దివ్యాంగుల ఓటర్లు 19,970 మంది, ఎలక్ట్రోల్స్ నమోదు చేయబడిన స్త్రీలు 1049 మంది, 1000 మంది పురుషులు జిల్లాలో కలిగియున్నారన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్, 1, జూలై, 1, అక్టోబరు 1న జరుగుతుందని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమం బిఎల్ఓల ద్వారా కానీ సంబంధిత తహశీల్దారు కార్యాలయంలో గానీ, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా గానీ, డైరెక్ట్ గా %చీజంజూ.అఅ% వెబ్ సైట్ లో గానీ ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా గానీ, కలెక్టరేట్ లో ఉన్న 1950 కాల్ సెంటర్ ద్వారా గానీ ఫారం-6ఎ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఆర్డీవో అచ్యుత అంబరీష్,జడ్పీ సీఈవో కె.సుబ్బారావు, డిఆర్ డిఎ పిడి ఆర్.విజయరాజు ,సెట్ వెల్ సీఈవో కె.ప్రభాకరరావు,తహసిల్దార్ శేషగిరి,కలెక్టరేట్ ఏవో నాంచార్య,వివిధ శాఖల అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో లింగంపర్తి లో అంబేద్కర్ సంవిధాన్ గౌరవ అభిమానం దివాస్ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో అంబేద్కర్ సంవిధాన్ గౌరవ అభియాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏలేశ్వరం రూరల్ మండలలో అన్ని గ్రామాల్లో భాగంగా లింగపర్తి గ్రామంలో హరిజన కాలనీ ముఖ్యులు ఆ వార్డులో నూకతాటి ఈశ్వరుడు సారధ్యంలో బాబాసాహెబ్ భీమ్రామ్ రాజీ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో భాగంగా వారిని వేయి నోళ్ళ ప్రశంసించడం ఎంతైనా సమంజసం.అని ఏలేశ్వరం రూరల్ మండల పూర్వ అధ్యక్షుడు కూరాకుల.రాజా ప్రశంసించడం జరిగింది. మరియు కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ పంచ తీర్థాలు, ఆయన గౌరవార్థం అనేక సంస్కరణలు అనేక వ్యవస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ. అంబేద్కర్ కి చేసిన అన్యాయం గూర్చి రాజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకుడు మరియు మండల యూత్ ప్రెసిడెంట్ గరికి నాగు,గెడ్డం.భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# మరగిరి పిహెచ్ఈలో సీనియర్ డాక్టర్ ప్రవర్తన మార్చుకో లేదంటే వేటుపడుద్ది వర్మ

### హాస్పటల్ కి వచ్చిన పేషెంట్లు లకు ప్రజలకు గౌరవించాలి. కొమరగిరి పిహెచ్ లో సీనియర్ డాక్టర్ పై డి ఎం హెచ్ ఓ కి కంప్లైంట్ చేసిన వర్మ






ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో యు కొత్తపల్లి మండలంలోతెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ ప్రజలు పిలుప మేరకు యు.కొతపల్లి మండలం కొమరగిరి పి హెచ్ సి నీ సందర్శిం చడం జరిగింది. సీనియర్ డాక్టర్ సమయానికి రావకపోవడం, రోగులకు సరైన సమాధానం లేకపోవడం ఇలా పిర్యాదులు మేరకు నేడు కొమరిగిరి పి హెచ్ సి ని సందర్శించి, ఇక్కడ డాక్టర్స్ మరియు మిగతా సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పి %ఐవీడనూ% తో ఫోన్ లో మాట్లాడడం జరిగింది. మరలా ప్రజలు నుండి ఎటువంటి పిర్యాదులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సీనియర్ డాక్టర్ పై ప్రజలు నుండి ఎక్కువ పిర్యాదులు రావడం, రోగుల విషయంలో సరిగ్గా పట్టించుకోకపోవడం, వచ్చిన వారితో నడవడిక గౌరవ ప్రదంగా లేకపోవడం పై గ్రామస్తులు అందరూ తెలియజేస్తున్నారు, పి హెచ్ సిలో సి.సి.కెమెరాలు పనిచేయడం లేదు. సీనియర్ డాక్టర్ మాత్రం తన వైఖరి మార్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ కతారి రాజుబాబు, మాజీ జడ్పిటిసి సభ్యులు బత్తుల చైతన్య రాజేష్ కుమార్, రాయుడు శ్రీరాములు, వెదురుపాక సుబ్రహ్మణ్యం, రాయుడు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నంబి నర్సింహయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

### - ఆంధ్రప్రదేశ్ రైత-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి,పులిమేరు,పెద్దాపురం




ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సిపిఐ (ఎం.ఎల్ )జనశక్తి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నంబి నరసింహయ్య రెండవ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో నరసింహయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైత-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ నంబి నర్సింహయ్య తను నమ్మిన సిద్ధాంతం కోసం, భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం నాలుగు దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటం చేసి తన తుది శ్వాస వదిలే వరకు ఎర్రజెండా చేతపట్టి రాష్ట్రం నలుమూలలా అనేక కార్మిక, రైతు-కూలీ ఉద్యమాలకు నాయకత్వం వహించారని ఆయన గుర్తు చేశారు. తమ కుటుంబం అంతా ప్రజల కోసం అంకితమయ్యారని, తన కుమారుడు ప్రజల కోసం ప్రాణాలర్పించారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వా లు నేడు ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నారన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న అనేకమంది ని అక్రమ కేసులు, నిర్బంధాలు, ఎన్కౌంటర్లతో అణిచివేస్తున్నారని ఆరోపించారు. దేశంలో దోపిడి, పీడన,అసమానతలు పోకుండా ఉద్యమాల్ని అంతం చేయలేరు అన్నారు. ప్రజలు గమనించాలని, అధిక ధరలు, నిరుద్యోగం, అసమానతలు వంటి సమస్యలు పరిష్కారం కోసం ప్రజల పోరాడాలని, పోరాడే వారికి మద్దతుగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్, AIFTU జిల్లా అధ్యక్షుడు కుంచే అంజిబాబు, PDSU(v)రాష్ట్ర కార్యదర్శి కడితి ,నాయకులు సురేష్,డాన్ శ్రీను,నారాయణరావు, శివాజీ,సత్తిబాబు పాల్గొన్నారు.

## కె కోట డిగ్రీ కళాశాలలో ఘనంగా "జాతీయ ఓటర్ల దినోత్సవం"

ప్రజా భూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగముల సంయుక్త ఆధ్వర్యంలో నేడు "జాతీయ ఓటర్ల దినోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగి ఉండాలనియు, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటును వినియోగించుకొని ఉత్తమ నాయకత్వాన్ని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఓటు హక్కు వినియోగం పై "ప్రతిజ్ఞ" మరియు "అవగాహన ర్యాలీ" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఎన్ ఎస్ ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, కె. ఉమ, సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు ఆసక్తితో పాల్గొన్నారు.

## రాజ్యాంగ పీఠకులపై అవగాహన: బిజెపి జిల్లా కార్యదర్శి - ప్రసాద్

ప్రజా భూమి,జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం తాటీయకులగూడెం 111,112 పోలింగ్ బూత్ నందు భరత మాత అంబేద్కర్ మరియు రాజ్యాంగా పీఠిక చిత్రపటాలను ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగా పీఠిక అందరితో చెప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, మండల అధికార ప్రతినిధి కొండపల్లి ప్రసాద్, మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు,బూత్ ప్రెసిడెంట్ దొంత చినబయన్న ,వైస్ ప్రెసిడెంట్,గంధం గోతియ , కూరాకుల ప్రవీణ్, ఏటూరు శివ, రామదాసు,భోగి,సురేష్,,వంశీ,కేశ, బోయిన సాయి , కేశ, బోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ప్రజాభూమి,టి.నరసాపురం.





జాతీయ ఓటర్ల దినోత్సవం మండలంలో ఘనంగా జరుపుకున్నారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటరు దినోత్సవం తాసిల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ముందుగా పాఠశాల నుండి ప్రధాన సెంటర్లో గల అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పాఠశాలలో ముగ్గుల పోటీలు వ్యాచారచన పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు తాసిల్దార్ మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదగా అందజేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ సాయిబాబు మాట్లాడుతూ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా గర్విస్తున్నాం ఓటు వేయడానికి సిద్ధంగా ఉండాలని ఓటు హక్కు ప్రతి ఒక్కరికి అవసరం అది బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఓటుహక్కు వినియోగించుకోవడం పౌరుని ప్రథమ బాధ్యత

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించాలని తహసిల్దార్ పివి. చలపతిరావు అన్నారు. 15వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకోవడంపై పౌరుని బాధ్యతలపై నినాదాలు చేశారు. అనంతరం నెహ్రూ బొమ్మ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ ఓటు హక్కు పవిత్రమైనదని, అర్హత గల ప్రతి పౌరుడు ఓటు హక్కును పొంది, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు జీవనాడిగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్, కార్యాలయం ఏవో గంగరాజు, సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు తెల్లం బాబురావు, నరేంద్ర రాయ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకాలు జరిగింది అటవీ శాఖ పరిధిలోనే! నిర్ధారించిన ఇరు శాఖలు.

**రెవిన్యూ పరిధిలోనిచ్చి, అటవీ శాఖ పరిధిలోకి మారిన కేసు.**

**వాహనాలను స్వాధీనం చేసుకొని కుక్కునూరు రేంజ్ కార్యాలయానికి తరలించిన అటవీ శాఖ అధికారులు**

ప్రజాభూమి, వేలేరుపాడు





వేలేరుపాడు మండలం కటుకూరు సమీపంలో ఇటీవల ఏ అనుమతులు లేకుండా అక్రమంగా గుట్టలను తవ్వుతున్న కాంట్రాక్టర్ల వద్ద నుంచి ఐదు ట్రాక్టర్లు, ఒక జెసిబిని అధికారులు స్వాధీనం చేసుకుని స్థానిక రెవిన్యూ కార్యాలయంలో చీజ్ చేయటం జరిగింది. ఈ విషయంలో ఆ తవ్వకాలు జరిగింది రెవెన్యూ శాఖ పరిధిలోన ,అటవీ శాఖ పరిధిలోన అనే నిర్ధారణ కాకపోవటంతో తర్జనభజన పడ్డారు .ఈ విషయంపై ఇ రుశాఖలు సర్వేలు నిర్వహించి ,అటవీశాఖ పరిధిలోనే అక్రమ తవ్వకాలు జరిగినట్లు నిర్ధారించారు. ఈ తంతంతా మూడు రోజులు ఇరు శాఖలు అష్ట కష్టాలు పడి నీగ్గు తేల్చాల్సి వచ్చింది. శుక్రవారం అటవీశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు రోజంతా రాత్రి ఒంటిగంట వరకు శ్రమించి ,వాస్తవంగా ఈ భూమి అటవీ శాఖ పరిధిలోధని నిర్ధారించి, అప్పుడే ఆ వాహనాలను రెవెన్యూ శాఖ పరిధిలో నుంచి అటవీ శాఖ పరిధిలోకి స్వాధీనం చేసుకొని రాత్రికి రాత్రి కుక్కునూరు రేంజ్ కార్యాలయానికి తరలించడం జరిగింది.

## నరేంద్ర పట్నంలో పలువురిని పరామర్శించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నేదూరి శ్రీను తల్లి, ఉంగరాల దొర అబ్బాయి భార్య ఇటీవలే మరణించడంతో శనివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి సత్యనారాయణ, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు నరేంద్ర పట్నం టిడిపి నాయకులు పాల్గొన్నారు.





## సామాజిక సేవలో... ఆత్మబంధువులం సేవా సంస్థ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



సామాజిక సేవలో ఆత్మబంధువులం సేవా సంస్థ చురుకైన పాత్ర పోషించడం అభినందనీయమని జూనియర్ సివిల్ జడ్జి కె.కిషోర్ కుమార్ అన్నారు. మండలంలోని కామవరంలో సుమారు 100 మంది అంగన్వాడి బాలబాలికలకు తాడేపల్లిగూడెంకు చెందిన ఆత్మబంధువులం సేవా సంస్థ ప్రతినిధులు కంచం, గ్లాసు, పలక, దుప్పటి, తదితర అవసరమైన సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని ఆత్మబంధువులం సంస్థ ద్వారా అందించడం అభినందనీయం అన్నారు. ఆత్మబంధువులం సంస్థ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలు గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని అన్నారు. ఆత్మబంధువులను సంస్థ వ్యవస్థాపకులు శీతాల ఉషాకిరణ్ మాట్లాడుతూ ఆత్మబంధువులం సంస్థ ద్వారా నిస్సహాయులకు, అవసరమైన వారికి కావలసిన చేయూతను అందించడం బాధ్యతగా భావిస్తామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు విద్య, వైద్య, ఆరోగ్య, తదితర అంశాలలో తమ సంస్థ ద్వారా శక్తి మేరకు సేవలందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.గంగరాజు,జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ శ్రీరాజరాజేశ్వరి తేజస్విని, న్యాయవాదులు ఉద్దండం ఏసుబాబు, అచ్యుత శ్రీనివాసరావు, ఎం. రామ్మోహన్రావు, ఎం. క్రాంతి కుమార్, పి.పెద్దిరాజు, ఏవివి.భువనేశ్వరి, బి. సాయి కుమారి, హిమబిందు, పద్మిని, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు:





ఏలూరు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో76 గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ పరిశీలన చేశారుపోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్స్ ఎన్. సి. సి క్యాడెట్లు రిహార్సల్స్ నిర్వహించగా జిల్లా ఎస్పీ పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జనవరి 26 న ఉదయం ముఖ్య అతిథి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారన్నారు. జిల్లా ఎస్పీ పోలీస్ పరేడ్ను పరిశీలించి తిరిగి వేదికకు చేరుకొని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. గణతంత్ర వేడుకల్లో ప్రభుత్వానికి చెందిన పలు శాఖలు రూపొందించిన శకటాలను పరిశీలించి ఒకదాని ఒకటి వెనుక వచ్చేలాగా ఏర్పాట్లను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు రిపబ్లిక్ డే ఉత్సవాలకు విచ్చేసే వివిఐపి, వీఐపీ అతిథులకు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు ఎలా చేశారు అనే విషయాలను గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన జిల్లా ఎస్పీరిపబ్లిక్ డే ఉత్సవాలను పరిశీలనకు వచ్చి వారికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా కూర్చోవ డానికి తగిన స్థలాన్ని ఏర్పాటు చేయాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిపబ్లిక్ డే ఉత్సవాన్ని రాష్ట్రంలోనే గుర్తించే విధముగా నిర్వహించాలని అధికారులకు తగిన సూచనలు సలహాలు మరియు ఆదేశాలు ఇచ్చినారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొరకు విద్యార్థిని విద్యార్థులకు తగిన ఏర్పాట్లను ముందుగానే ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలను అందించాలని, ఈ ఫుల్ డ్రాస్ రిహార్సులలో పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్స్ ఎన్. సి. సి క్యాడెట్లు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బాల బాలికలు తదితర బృందాలు కవాతులో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ పాటుగా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, ఏ .ఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ఎస్ శేఖర్ , ఏ .ఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్. ఐ పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్లువెత్తిన ప్రజా వినతులు..పరిష్కారం దిశగా చర్యలు: ప్రజాక్షేత్రంలో బిజిబిజీగా ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శనివారం సందడిగా కనిపించింది. ఒకవైపు తమ సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని కోరేవారైతే,,, మరోవైపు తమకు జరిగిన మేళ్ళకు ఎమ్మెల్యే బడేటి చంటికి కృతజ్ఞతలు తెలిపేవారు పెద్దసంఖ్యలో హాజరైయ్యారు. వివిధ సమస్యలపై వచ్చినవారు ఆ సమస్యలను వివరించగా వాటిని సావధానంగా విన్న ఎమ్మెల్యే బడేటి చంటి అక్కడికక్కడే తక్షణ పరిష్కారానికి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చిరంజీవి, టీడీపీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలిచ్చి గిరిజన ఆర్థిక అభివృద్ధికి సహకరించాలి.

### సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేసి, గిరిజనుల జీవనాభివృద్ధికి సహకరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. బుట్టాయ గూడెంలో శనివారం సీపీఐ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య అధ్యక్షతన పేదలకు ఇళ్ల స్థలాలు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక సీపీఐ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ మండలంలో ఇళ్ల స్థలాలు, సొంతిల్లు లేని పేదలు ఎక్కువగా ఉన్నారని, ప్రభుత్వం వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఏజెన్సీలోని గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాలయాలు ఉన్నా, గిరిజన గ్రామాల్లో నేటికీ అభివృద్ధి లేదని ఆమె ఆరోపించారు. గిరిజన ప్రాంతాలకు వెళ్లడానికి సరైన రోడ్లు లేక ఏజెన్సీలో అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్లు పూర్తిగా ధ్వంసమై గిరిజనులు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే రహదారులు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయాన్ని కొంతమంది అధికార పార్టీ నాయకుల చొరవతో ఇటీవల నేల కూల్చిన సంఘటనకు బాధ్యత వహించి, తిరిగి అక్కడే నిర్మించాలని ఆమె డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పోడు భూముల్లో వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. గిరిజనుల కోసం ఏర్పాటుచేసిన 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. . సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విద్య వసతులు మెరుగుపరచాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల అధిక ధరల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం వెంటనే నిత్యవసర ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం దళిత గిరిజనులకు ఇస్తానన్న 200 యూనిట్ల ఉచిత కరెంటును సక్రమంగా ఇవ్వకుండా, ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం దారుణమని ఆయన మండిపడ్డారు.


గిరిజనులకు సంబంధించిన భూముల్లో గిరిజనేతరులు సాగు చేసుకుంటూ ఫలసాయం పొందుతున్నారని అటువంటివారిని అధికారులు గమనించి గిరిజనులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో చలపతిరావుతో మండలంలోని సమస్యలపై చర్చించి, పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ బృందం అందించింది. ఈ కార్యక్రమంలో బికేయంయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఉయికె చంద్రం, జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల మండల కార్యదర్శులు జెవి రమణ రాజు, గోలిమే బాల యేసు, సీపీఐ మండల కార్యాలయం కన్వీనర్ చోడెం దుర్గ, మండల నాయకులు బేతి కిషోర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎం క్రాంతి కుమార్, మడకం దుర్గారావు, గుండె నాగరత్నం, తెల్లం వీరమ్మ, కురసం సూర్యచంద్రం, తెల్లం మునేశ్వరరావు, సరియం దుర్గమ్మ, మడకం గంగరాజు, గుడిసె సాయి, మిర్చే బజార్ అధిక సంఖ్యలో సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్ను చూపని కష్టానికి ఫలితం..

### పవన్ సైన్యానికి గిఫ్ట్ గాజు గ్లాసు..

### శాశ్వతంగా గాజు గ్లాస్ జనసేనకు రావడం హర్షనీయం..

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు



ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్, డైరెక్టర్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వెల్లడి..పవన్ కళ్యాణ్ సినీ రంగం నుంచి రాజకీయరంగం వైపు అడుగు వేసిన నాటి నుంచి నేటి వరకు వెన్ను చూపకుండా పోరాడిన కష్టానికి ఫలితమే కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి శాశ్వత గాజు గ్లాస్ గుర్తు కేటాయించడం జరిగిందని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్ ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ రాజకీయ అరంగేట్రం చేసిన నాటి నుంచి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాడని, స్ఫూర్తిదాయకమైన పోరాట పటిమతో తన జన సైన్యాన్ని ముందుకు నడిపించి, మొన్న జరిగిన ఎన్నికల్లో భారతదేశ రాజకీయ చరిత్రలోనే ఒక రికార్డ్ ను సృష్టించి 100% మార్కును సాధించగలిగాడని పేర్కొన్నారు.. 2014లో జనసేన పార్టీ రిజిస్ట్రేషన్ అయినప్పటికీ, 2019లో ఆశించిన ఫలితాలు రాబట్ట లేకపోయినప్పటికీ 2024గా మాత్రం 100% స్ట్రైక్ రేట్ దక్కిందన్నారు.. కుట్ర కుతంత్రాల రాజకీయాల మధ్య పవన్ కళ్యాణ్ నిలబడ్డారని, జన సైన్యానికి స్ఫూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.. . జనసేన పార్టీ పోటీ చేసిన 21 ఎమ్మెల్యేలు, రెండు ఎంపీలు అన్ని స్థానాలు గెలిచి, రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ తనదైన రీతిలో గుర్తింపు తెచ్చుకున్న జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.. జనసేన పార్టీని ఒక మొక్కల స్థాపించి ఇప్పుడు ఒక వృక్షంలా, రాబోయే కాలంలో మహావృక్షంలా చేస్తారని ఆయన పేర్కొన్నారు.. కేంద్ర ఎన్నికల సంఘం వారు జనసేన పార్టీకి శాశ్వత గుర్తుగా అరుదైన గౌరవం ఇచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

ప్రజాభూమి


## ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజాభూమి, కాకినాడ రూరల్



గత సంవత్సరం జరిగిన పార్లమెంట్, శాశనసభ ఎన్నికలలో కాకినాడ జిల్లాలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించినందుకు రాష్ట్ర ఎన్నికల అధికారి కాకినాడ కలెక్టర్ షన్మోహన్ సగిలి ని ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ ఆర్వో (రిటర్నింగ్ ఆఫీసర్)గా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ జితేంద్ర కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులు స్వీకరించారు.

## 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాంసం దుకాణాలు మూసివేయాలి

**- మాంసంఅమ్మితే కఠిన చర్యలు తప్పు మున్సిపల్ కమిషనర్ కనకారావు స్ట్రాండ్ వార్నింగ్**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిఠాపురంలో కోడి మాంసం మేక మాంసం అమ్ముతున్న దుకాణాలన్నీ మూసివేయలని ఆదేశాలు జారీ చేశారు . మున్సిపల్ కమిషనర్ కనకారావు ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాంసాహారం అమ్మడానికి వీల్లేదు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఉల్లంఘిస్తే మాంసం అమ్మకాలు జరుగుతున్నాయని తెలిస్తే వాళ్లపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. మాంసం అమ్మడానికి వీల్లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ కనకారావు. మాంసము అమ్మినట్టు తెలిస్తే కనుక అమ్మిన వాళ్లపై క్రిమినల్ కేసులు పెడతామని అన్నారు.

## సీతారామపురంలో ఓటర్ల దినోత్సవం :సీనియర్ సిటిజన్స్ కు సత్కారం




ప్రజా భూమి తుని

తొండంగి మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. పలు గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు సీనియర్ సిటిజన్స్ కు సత్కారాలు జరిగాయి. ఇందులో భాగంగా సీతారామపురం లో వీఆర్వో విజయ్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం జరిగింది. ముఖ్య అతిధులుగా విచ్చేసిన టీడీపీ నాయకులు సారిపల్లి బాబూరావు,గింజాల సూరిబాబు,పెండ్యాల శ్రీను సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## తుని లో పారా వాలీబాల్ టోర్నీ

**రెండురోజుల పాటు వికలాంగుల క్రీడోత్సవం**

ప్రజా భూమి తుని




కాకినాడజిల్లా తునిపట్టణంలో ఈనెల 27 28వ తేదీల్లో రాష్ట్రస్థాయి వికలాంగుల ఫుట్బాల్ పోటీలు జరుగుతాయని ఫరా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు బోడపాటి శివదత్తు తెలిపారు. శనివారం తుని రాజమైదానంలో ఆయన మీడియా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అంగవైకల్యం మనస్కే గాని మనిషికి కాదని వారిలో ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు ముందుగా రాష్ట్ర పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరిలో గెలుపొందిన వారు నేషనల్ కు వెళ్తారని ఆయన తెలిపారు

## యువనేత పప్పు నవీన్ కు యనమల శుభాకాంక్షలు

ప్రజా భూమి తుని



కంగ్రాట్స్ నవీన్... తెలుగు దేశం పార్టీ నాయకులు స్నేహితులు శ్రేయోభిలాషులు పప్పు నవీన్ కు శుభాకాంక్షలు తెలియ జేసారు. టీడీపీ యువనేత పప్పు నవీన్ కుమహాలక్ష్మి దేవి లాంటి పండంటి బిడ్డ జన్మించిన నేపధ్యంలో నవీన్నివాసానికి వెళ్ళన గ్రామ నాయకులు వెల్ విషెష్ చెప్పారు. అనంతరం తేట గుంట క్యాంప్ కార్యాలయం వద్ద మిఠాయి లు పంచారు. ఈకార్యక్రమంలో చింతంనీడి అబ్బాయి,యనమల లచ్చబాబు తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగులులేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలి

**నియోజవర్గమహాసభలోఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో సూర్యరాయ విద్యా గ్రంథాలయంలో శనివారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పిఠాపురం నియోజవర్గ మహాసభ. వి లోవ. అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి. సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ. సిపిఐ పిఠాపురం కార్యదర్శి శాఖ రామకృష్ణ. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చాక ఆ విషయం మర్చిపోయారని అన్నారు ఉద్యోగం లేక 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆరు నెలలు గడుస్తున్న ఆ ఊసే లేదన్నారు రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు దేశంలోనే నిరుద్యోగ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోతుందని తక్షణమే ఉద్యోగకల్పన కల్పించాలనిఅన్నారు పెండింగ్ లో ఉన్న ఫ్లీజ్ రింబర్స్మెంట్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 6 7 8 9 తేదీలలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఆ మహాసభల ద్వారా కార్యచరణ సిద్ధం చేసి యువకుల్ని నిరుద్యోగుల్ని కూడగట్టి పెద్ద ఎత్తిన ఉద్యమిస్తామని హెచ్చరించారు అనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు

## 18 సంవత్సరాలు నిండినప్రతి విద్యార్థి ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. డి సునీత జాతీయ ఓటర్ల దినోత్సవం..**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ ఓటర్ల దినోత్సవం ను డిపార్ట్మెంట్ ఒఫ్ పోలిటికల్ సైన్స్ ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు . ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత అధ్యక్షత వహించి విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి సంవత్సరం జనవరి 25 తేది న, భారతదేశం అంతటా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామని 2011 నుండి ఈ ప్రత్యేక దినం, ఓటరు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుని ఓటు ప్రాముఖ్యత గురించి. తమ ఓట్ల ద్వారా దేశ భవిష్యత్తును రూపొందించడంలో పౌరుల పాత్రను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాటుచేయ బడిబడని అందులో భాగంగా ఈ సంవత్సరం 2025 యొక్క థీమ్ 'ఓటింగ్ లాంటిది ఏమీ లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను'. అనే అంశం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తారని, దేశ నాయకత్వాన్ని రూపొందించ దానికి కీలకమైన సాధనంగా ఓటు అని తెలియజేశారు, జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు మరియు బాధ్యత రెండింటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందని . కాబట్టి ఓటింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్గి ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా పౌరులందరూ ముందుకు రావాలని కోరారు. హక్కులతో పాటు భాద్యతలు కూడా గుర్తెరిగి దేశ అభివృద్దిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మన నాయకుడు ఎలాంటి వారు కావాలో మనమే నిర్ణహించుకొనే అవకాశం కేవలం ఓటు ద్వారా మాత్రమే సాధ్య పడుతుందని కాబట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్ధి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమమలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యపకులు వి రామ రావు , క. సురేశ్. శివప్రసాద్. వీరభద్ర రావు, ఎస్కే మదీనా, లక్ష్మి , కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా సతీశ్ మరియు అధ్యపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.

## పశు సంపద అభివృద్ధికి గోకులం షెడ్ల నిర్మాణం

**మామిడాడ, మర్రిపాక గ్రామాలలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

ప్రజాభూమి జగ్గంపేట




జగ్గంపేట మండలం మావిడాడ, మర్రిపాక గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పశు సంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పశుపోషణకు, మినీ గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మావిడాడ గ్రామానికి చెందిన దేశెట్టి శ్రీను, బొడ్డేటి గణేష్ మర్రిపాక గ్రామానికి చెందిన కాపవరపు ప్రకాశం నిర్మించిన గోకులం షెడ్డులు ప్రారంభోత్సవం చేసుకున్నామని జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మినీ గోకులం షెడ్లు నిర్మించుకునేవారు ఆరు పశువులకు 2.30 లక్షలు, నాలుగు పశువులకు1.85 లక్షలు రెండు పశువులకు 1.15 లక్షలు అందజేస్తున్నట్టు నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీనుమణి బాబు, అడబాల వెంకటేశ్వరరావు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, బస్వా చిన్నబాబు, బోదిరెడ్ల సుబ్బారావు, ఎండిఓ చంద్రశేఖర్, మామిడాడ మర్రిపాక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అలమండ చలమయ్యకు పలువురు పరామర్శలు

**ఏలేశ్వరం నగర పంచాయతీ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మాజీ సర్పంచ్ అలమండ చలమయ్యని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డి. నియోజకవర్గ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు తో పాటు పలువురు పలకరింపు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం నగర పంచాయతీ లోని 9 వ వార్డు కౌన్సిలర్ మునిసిపల్ చైర్ పర్సన్ భర్త అలమండ చలమయ్య ఇటీవల బ్రెయిన్ కు సంబంధించి ఆపరేషన్ చేయించుకుని తన నివాసంలో విశ్రాంతిలో ఉండడంతో ప్రతిపాడు నియోజకవర్గ శాసనస సభ్యురాలు వరుపుల సత్యప్రభ శనివారం చలమయ్యను పలకరించేందుకు తెలుగుదేశం పార్టీ



నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో వచ్చి పలకరించారు . అలమండ చలమయ్య త్వరగా కోలుకొని నగర పంచాయతీ ప్రజలకు తమ సేవలు అందించాలని ఆమె కోరారు. అనంతరం అదే రీతిలో రాజకీయలలో సీనియర్ నేత మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం, వైయస్సార్సీపి ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు తన అనుచరులతో అలమండ చలమయ్య నివాసానికి చేరుకుని పలకరించారు. ఏలేశ్వరం నగరంలో ప్రజలకు అలుపెరగని సేవలందిస్తున్న ఆలమండ చలమయ్య త్వరతగతిన కోరుకొని తన విధులలో యదా విధి గా పాల్గొనే ఆరోగ్యం భగవంతుడు అనుగ్రహించి ప్రజలకు సేవలందించాల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ, టౌన్ నాయకులు, జ్యోతుల పెద్దబాబు, సూతి బోరయ్య, మండలం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, తదితరులు పాల్గొనగా, ముద్రగడ వెంటా వైసిపి నియోజకవర్గ టౌన్ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, ఇజనగరి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## మొట్ట మొదటిసారి గా ఏలేశ్వరం పర్యటించి మండల నాయకులతో ఆత్మీయ సమ్మేళనం

**పాల్గొన్న వైయస్సార్ పార్టీ ప్రత్తిపాడు నియోజవర్గ నూతన ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు**

**మాజీ మంత్రి కాపు నాయకుడు ముద్రగడ పద్మానాభ రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం నగర పంచాయతీలో మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు నగర పంచాయతీ నాయకుల ఆత్మీయ సమావేశంలో శనివారం పాల్గొన్నారు. మొట్టమొదటిసారిగా ఏలేశ్వరం నగర్ పంచాయతీలో అడుగుపెట్టిన ముద్రగడగిరి బాబు,ముద్రగడ పద్మనాభములకు పార్టీనాయకులు ఘన స్వాగతంపలికారు. ముందుగా విఙ్ఞేశ్వర ఆలయంలో పూజానంతరం బాబాసాహెబ్ అంబేద్కర్,స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం నగర పంచాయతీ పార్టీ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావుని వారినివాసంలో మర్యాదపూర్వక కలిసారు. అనంతరం నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు పలు సంఘాల కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ముద్రగడగిరి మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి నగర పంచాయతీ పరిధిలో మొట్టమొదటగా ఈరోజు పార్టీ నాయకులను కార్యకర్తలను కలవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. నగర పంచాయతీ పరిధిలో అడుగడుగున తమకు స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఏలేశ్వరం నగర పంచాయతీ గుండె వంటిదని పార్టీ అభివృద్ధి, ప్రతిష్ట దిశగా పార్టీ శ్రేణులు కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా చూచించారు. పార్టీ కార్యకర్తలకు కష్టసుఖాల్లో మీ అప్పుడుగా,అండగా నేనుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నగర పంచాయతీలో పలువురు ప్రముఖుల వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, సామంతులసూర్యకుమార్,జువ్విన వీరాజు, వాగు బలరాం, జల్లిగంపల ప్రభాకర్, గౌతు స్వామి,బీశెట్టి అప్పలరాజు, గుడాల రాంబాబు, ఇజ్జనగిరిప్రసాద్,బంక్ శ్రీను,నియోజకవర్గం పరిధిలో పలువురు సర్పంచ్ లు,ఎంపీటీసీ సభ్యులు,పలువురు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలుహాజరయ్యారు...



## బిజెపి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నైపుణ్యం మహిళా కళాశాలలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం.

ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడులో నైపుణ్య మహిళా కళాశాలలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంను బిజెపి ప్రతిపాడు మండల అధ్యక్షులు వూట వీరబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ కర్రి ధర్మరాజు,బిజెపి సీనియర్ నాయకులు సింగిలిదేవి సత్తిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించేందుకు దేశ ప్రముఖులందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవకాశం కల్పించిన మహోన్నత దేశం భారతదేశం అని ఆయన అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ,బిజెపి సీనియర్ నాయకులు, దేశ హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని రాహుల్ గాంధీ అనడం విడ్డూరమని, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తిప్పుకొట్టేందుకు అంబేద్కర్ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం గణతంత్ర దినోత్సవానికి ముందుగా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ప్రత్తిపాడు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు , పూర్వ అధ్యక్షులు కంద వీర స్వామి, నైపుణ్య డిగ్రీ కళాశాల చైర్మన్ గట్ రెడ్డి సత్తిబాబు మరియు ప్రిన్సిపాల్ ఈగల రాంబాబు , గున్నబత్తుల రాజుబాబు , నాణిబిల్లి శ్రీనివాస్, రామకుర్తి సూర్యనారాయణ , ఊట భాస్కర్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనియున్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత....!

### -రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.

### - రూ.7 లక్షలతో కాలువగట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన సత్యం





**ప్రజాభూమి,కాజులూరు**

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యనిస్తూ వారి అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తున్నట్లు సీనియర్ టిడిపి నేత , మంత్రి సుభాస్ తండ్రి సత్యం పేర్కొన్నారు. ఈమేరకురామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో గల కె. గంగవరం, కాజులూరు మండలాల పరిధిలో గల ఇంజరం కాలువ గట్లు రూ.7 లక్షలతో ఆధునికరించే పనులను శనివారం ఆయన శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో పొలాలకు నీరు వెళ్లే ఇంజరం కాలువ గట్లు జారిపోయి నీటి ప్రవావం తగ్గడంతో ఎర్ర పోతవరం, శివల, దంగేరు, పేకేరు, దుగ్గుదూరు, ఉప్పు మిల్లి తదితర గ్రామాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం(రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ద్వారా ఈ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కాలువ గట్లు ఆధునికరించడం ద్వారా రైతులకు సాగునీరు సక్రమంగా అందుతుందని సత్యం అన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు. రైతు క్షేమంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందిస్తూ 24 గంటల లోపే రైతు ఖాతాలో సొమ్ము జమ చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల నాయకులు (డీసీలు), రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాలను సత్కరించిన కాజులూరు బిజెపి శ్రేణులు





**ప్రజాభూమి, కాజులూరు.**

భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణని పలువురు కాజులూరు బిజెపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈమేరకు శనివారం కాజులూరు మండల బిజెపి శ్రేణులు నూతనంగా ఎన్నికై జిల్లా అధ్యక్షుల బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి రామచంద్రపురం నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశంమై పార్టీ విధివిధానాలతో పాటు పార్టీ పటిష్టతపై మరింత ఎదుగుదల కోసం ఆలోచనలు చేసి ఆపార్టీ శ్రేణులులతో పరిచయాలు చేసుకుని ఒకరుకోకరు తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈకార్యక్రమంలో కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమందుల శివాజీ, యువమోర్చా అధ్యక్షులు నిమ్మన రాజేష్, ప్రధాన కార్యదర్శి పోలిసెట్ శ్రీనివాస్, పినిపే సతీష్ చంద్ర, దేవ పట్టాభి, తలాటం అమ్మాజీ, తదితర కాజులూరు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేసేలా చూడాలి

### పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి

**ప్రజాభూమి గండేపల్లి.**



ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు ప్రజలకు విద్యార్థులకు సక్రమంగా అందేటట్లు చూడాలని పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిని కె. శ్రీరమణి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులకు సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని విద్యాశాఖ అధికారులు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ పనితీరుపై సమీక్షించారు. విద్యార్థులకు విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరిపై నిరంతరం అధికారులు పరీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని నాతి బుజ్జి, తాసిల్దార్ శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు నాయక్, వెంకట్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం ఎన్నుకునే ప్రభుత్వానికి ఓటు వజ్రాయుధం

### కాజులూరులో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### కాజులూరు తాసిల్దార్ ఠాగూర్



**ప్రజాభూమి, రామచంద్రపురం.**

రాష్ట్ర, గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునే ఓటు వజ్రాయుధం లాంటిదని అలాంటి ఓటుహక్కు వినియోగించుకోవాలని కాజులూరు తాసిల్దార్ ఠాగూర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారంజాతీయ ఓటర్స్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం కాజులూరు జిల్లాపరిషత్ హైస్కూల్ నందు కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి,మండలవిద్యాశాఖధికారి, కాజులూరు కూటమి నాయకులు,కలిసి 5 గురు సీనియర్ ఓటర్లులను ఘనంగా సన్మానించారు. అలాగే క్విజ్ పోటీ లు ఏర్పాటు చేసి విజేతలకు గిఫ్ట్, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్బంగా విద్యాని విద్యార్థిని విద్యార్థులతో మానవహారం నిర్వహించి తాసిల్దార్ ఠాగూర్ ఓటర్లు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు విలువను తెలియజేశారు.

## సత్యదేవని దర్శించుకున్న రైల్వే విజయవాడ డి ఆర్ ఎం నరేందర్ ఆనంద్ రావు



**ప్రజా భూమి శంఖవరం :**

కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని శనివారం ఉదయం విజయవాడ రైల్వే డివిజనల్ డి ఆర్ ఎమ్ నరేందర్ ఆనంద్ రావు పటేల్ కుటుంబం సమేతంగా రావడం జరిగినది వీరికి దేవస్థానం ఈ వో వీర్ల సుబ్బారావు అధికారులు సన్నాయిమేళం తో దర్శనం తీసుకెళ్లి వేద పండితులతో ఆశీర్వాదం చేయించి స్వామివారి చిత్రపటం ప్రసాదం పిఆర్ఓ దామెర్ల కృష్ణ అందజేశారు ఈ కార్యక్రమంలో డి ఆర్ యు సి సి కమిటీ సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు దేవస్థానం అధికారులు కే కొండలరావు, గణపతి, వెంకటేశ్వరరావు, తలుపులయ్య, రమణ, రైల్వే సిబ్బంది రామారావు ,రమేష్, ప్రవీణ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ శిలా విగ్రహ చిత్రపటాలకు పూలమాలలు వేసి గౌరవించుకుందాం....!

### కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల.

**ప్రజాభూమి,రామచంద్రపురం .**





సవిధాన్ దివస్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలా విగ్రహాలు, చిత్రపటాలు ఎక్కడున్నా గౌరుప్రదంగా పూలమాలలు వేసి వారిని సత్కరించుకుకోవాలని కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన రామచంద్రపురం పట్టణంలో అవును మాజీ అధ్యక్షులు కేశవ రాఘవేంద్ర స్వగృహంలో నియోజకవర్గ బిజెపి శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాజ్యాంగంలోని విశిష్టతను చదివి తెలుసుకొని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పడం, తద్వారా దేశ సౌభాగ్యానికి బాటలు వేయడం ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ శ్రీకారం చుట్టిందని తెలిపారు. జనవరి 25 ,రిపబ్లిక్ డే 26, 27 తేదీల్లో మూడు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయని అడబాల తెలియ జేశారు .ఈ సందర్భంగా ఆయన బిజెపి శ్రేణులతో సమావేశంమై బిజెపి పార్టీ విధివిధానాలతోపాటు ఎన్డీఏ కోటమే ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాజులూరు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, యువ మార్చా మండల అధ్యక్షులు నిమ్మన రాజేష్ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్ పినిపే సతీష్ చంద్ర దేవు పట్టాభి తలాటం అమ్మాజీ ,మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజి వేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ సన్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వల్లభనేని రవీంద్ర, కో కన్వీనర్ సలాది శేఖర్, ద్రాక్షారామ రూరల్ మండల్ అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ ,టౌన్ అధ్యక్షులు దునే శ్రీనివాసరావు, కొట్టువాడ హరిబాబు, సలాది సతీష్ నాయుడు, దోమ ఆదినారాయణ, తదితరులు అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్బంగా తొలిసారి జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియోజకవర్గానికి విచ్చేసిన సత్య నారాయణని ఎక్కడికి విచ్చేసిన బిజెపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## త్వరలో రాజమండ్రిలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తాం మంత్రి కందుల దుర్గేష్.

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



రాబోయే రోజుల్లో రాజమహేంద్రవరాన్ని క్రీడాపరంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం నేషనల్ హైవే సమీపంలోని ఎస్పీ గ్రౌండ్లోని గ్లాడియేటర్ క్రికెట్ క్లబ్ లో లెజెండ్స్ కప్-2025 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎప్పుడూ రాజకీయ ప్రసంగాలతో, ప్రజలను కలుస్తూ బిజీ బిజీగా గడిపే మంత్రి దుర్గేష్ ఇవాళ క్రికెట్ బ్యాట్ చేతపట్టి కాసేపు యువతను, క్రీడాకారులను అలరించారు. తనదైన శైలిలో క్రికెట్ ఆడి పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లభిస్తే అద్భుతంగా రానిస్తారన్నారు. క్రీడాకారులకు ప్రాక్టీస్ చేసేందుకు అనువైన స్థలం కేటాయించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రంగా రాజమహేంద్రవరం ఉండటంతో క్రీడా సౌకర్యాలను కల్పించేందుకు అవకాశం కలుగుతుంద న్నారు. రాజమండ్రి రూరల్, అర్బన్ స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రిగా తాను, కలెక్టర్, ఎస్పీలు అంతా టీమ్ గా ఏర్పడి యుద్ధప్రాతి పదికన రాజమహేంద్ర వరంలో క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు. క్రీడల పట్ల మక్కువ కలిగిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తోన్నారన్నారు. ఇప్పటికే రూపకల్పన జరుగుతుంద న్నారు. టోర్నమెంట్ లు ఏర్పాటు చేయడానికి డబ్బు ప్రధానం కాదని, చిత్తుశుద్ధి, సంకల్పబలం ముఖ్య కారణమని మంత్రి అన్నారు. 40 ఏళ్లు దాటిన వాళ్లకు సైతం దేహధారుడ్యాన్ని కాపాడుకుంటూ క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించడం వీరి ప్రత్యేకత అన్నారు. చదువుతో పాటు క్రీడాకారిణిగా అద్భుతమైన భవిష్యత్ ను ఆశిస్తూ ఆత్మవిశ్వాసంతో 10వ తరగతి చదువు తున్న అమ్మాయి క్రికెట్ లో తన భవిష్యత్ వెతుక్కో వడానికి చేస్తున్న ప్రయత్నాన్ని మంత్రి అభినందించారు. కళలు, సంస్కృతి, సాంప్రదాయాల్లో రాజమహేంద్రవరానికి ఎంతపేరుందో అంతే స్థాయిలో క్రీడలకు సైతం రాజమహేంద్రవారానికి పేరుందన్నారు. ఒక్క క్రికెట్ అనే కాదు అనేక క్రీడల్లో ఇక్కడి వారు రాణించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రత్యేకించి ఇక్కడే పుట్టి రాణించిన పుట్ బాల్ క్రీడాకారుడు నింబస్, సుంకర భాస్కరరావు, చాముండేశ్వరి రాజా, భాస్కర్ నాథ్,ఆదిశేషు, అంతేగాక బాస్కెట్ బాల్ లో సైతం పలువురు రాణించారని గుర్తుచేశారు. ఎంతో మంది యువక్రీడాకారులను తయారుచేసి భారత క్రికెట్ ఔన్నత్యాన్ని పెంపొందించేందుకు అహర్నిశలు కృషి చేసిన క్రీడాకారులు ఎమ్మెస్కే ప్రసాద్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు, ఆర్య కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చల్లాశంకర్ రావు, అడిషనల్ ఎస్పీ, నిర్వాహకులు బాలాజీ, మురళీకృష్ణ, శ్రీనివాస్ చౌదరి, మాజీ రంజీట్రోఫీ ప్లేయర్ రమణ కిషోర్, కొండవీటి ప్రభాకర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం: వ్యాస రచన, వక్తృత్వ పోటీలు విజేతలకు బహుమతి ప్రధానం

### - కలెక్టర్ పి ప్రశాంతి

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకుని "ఓటింగ్ లాగా ఏమీ లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను " అనే అంశంపై విద్యార్థులకి వ్యాస రచన, వక్తృత్వ పోటీలు ఎస్ కె వి టి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజమహేంద్రవరం వేదికగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. వ్యాస రచన విభాగంలో కె హాసిని 7వ తరగతి శ్రీ గౌతమి స్మార్ట్ స్కూల్ , రాజమహేంద్రవరం (యు), ఎం వెంకట రేణుక , 8వ తరగతి, జి పి ఆర్ జెడ్పీ హై స్కూల్, బొమ్మూరు, రాజమహేంద్రవరం (ఆర్) , బి సాయి శ్రీనిజ 9 వ తరగతి మునిసిపల్ హై స్కూల్, లాలా చెరువు, రాజమహేంద్రవరం (యు) లు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచు కోవడం జరిగింది. వక్తృత్వ పోటీలు విభాగంలో పి. తేజేశ్వని, ఎస్ కే వి టి, ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, రాజమహేంద్రవరం (యు) , వి ఇషిత కుమారి 8 వ తరగతి , శ్రీ గౌతమి స్మార్ట్ స్కూల్, రాజమహేంద్రవరం (యు), పి లీలా స్వాతి 9 వ తరగతి ఎస్పిపిఆర్ జెడ్పీ హై స్కూల్, పందలపాక లు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచు కోవడం జరిగింది.

## మోడరన్ హైస్కూల్ లో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్, వార్షికోత్సవ వేడుకలు ....!

**ప్రజాభూమి ,రామచంద్రపురం.**






రామచంద్రపురం పట్టణంలో ఎస్.ఎం.టి.జి. ఎం. డి. మోడరన్ హైస్కూల్ నందు శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, గణిత, సాంఘిక శాస్త్ర నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్టును విద్యార్థులు సందర్శకులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడానికి ప్రతి సంవత్సరం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య మోడరన్ హైస్కూల్ యానివర్సరీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శాస్త్రీయ నృత్యాలు, జానపద నాట్యాలు, సాంఘిక అంశాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండుగగా సాగాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మోడరన్ అధినేత లయిన్ డాక్టర్ జి. వి. రావు, డిగ్రీ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు,హైస్కూల్ హెచ్.ఎం ఎం. చిట్టిబాబు, డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి,సీనియర్ తెలుగు పండిట్ ఏవీఎస్ ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శాస్త్రీయ సాంస్కృతిక కార్యక్రమాల ఆవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. ఈ నేపథ్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లో మోడరన్ ఎల్లప్పుడూ ముందుంటుం దని పేరెంట్స్ నుంచి అభినందనలు దక్కడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ వై రాజు, హైస్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.




## కాజులూరు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ రంగనాయకులు అకస్మిక మృతి

### అధికారులు, ప్రజా ప్రతినిధులు సంతాపం.

**ప్రజాభూమి,కాజులూరు.**





కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రంగనాయకులు ఆకస్మికంగా మృతి చెందారు. ఈమేరకు ఆయన శనివారం రామచంద్రపురంలో తుదిశ్వాస విడిచారు.

రెండు నెలలుగా ఆనారోగ్య సమస్యతో కాకినాడ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల డిశ్చార్జ్ అయ్యారు. నాటినుండి రామచంద్రపురంలో ఆయన ఇంటి వద్ద మందులు వాడుతున్నారు. ఆరోగ్యం కాస్త కుదుటపడింది అనుకునే లోపే శని వారం ఆయనకు గుండెపోటు రావడంతో హుటా హుటిన స్థానిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచి అందని లోకాలకు చేరుకు న్నారు. దీంతో ఒక్కసారిగా రామచంద్రపురం విషాద ఛాయలు అలుముకున్నాయి. మెడికల్ లీవులో ఉన్న ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పిల్లలు ఇద్దరూ చిన్న వయసులోనే ఆయన అనంత లోకాలకు వెళ్ళడంతో వృత్తి రీత్యా రంగనాయకులు అందరి మన్ననలను పొందిన ఆకుటుంబానికి మాత్రం రంగనాయకులు ఆకస్మికంగా మరణించడం తీరనిలోటే.

**ప్రజా ప్రతినిధులు అధికారులు పలువురు సంతాపం.**

రంగనాయకులు మరణ వార్త తెలిసిన నియోజకవర్గ స్థాయిలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ,సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాజులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జే.రాంబాబు, కార్యాలయ సిబ్బంది, కాజులూరు జెడ్పీటీసీ వనుం వెంకట సుబ్బా రావు, ఎంపిపి మాత భారతి,కాజులూరు తహసీల్దార్ ఠాగూర్, మండల వ్యవసాయ అధికారి వి. అశోక్, మండల జనసేన అధ్యక్షులు బోండా వెంకన్న, మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, మండల బిజెపి పూర్వపు అధ్యక్షులు సలాది వీరబాబు, బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ,మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

# వైయస్ జయమ్మ 18వ వర్ధంతి వేడుక లలో పాల్గొన్న వైఎస్ విజయమ్మ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని డిగ్రీ కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్ కుటుంబీకులసమాధుల తోటలోవైఎస్ జయమ్మ 18వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుకల్లో వైయస్ జయమ్మ సమాధి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే వైఎస్ విజయమ్మ, వైయస్ జార్జిరెడ్డి, సతీమణి వైయస్ భారతమ్మ, వైయస్ సుధీకర్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైఎస్ సౌభాగ్యమ్మలు నివాళు లు ఆమె సమాధికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనం తరం అక్కడి నుండి పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ జయమ్మ పార్కులో ఆమె విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ విజయమ్మ మాట్లాడుతూ వైఎస్ జయమ్మ సర్పంచ్ గా ఉండి పులివెందుల ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు.

# చదువుతోపాటు ఆటలలో కూడా ఉన్నత స్థాయికి ఎదగాలి

## మాజీ స్టేట్ ఆప్కాస్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శనివారం జడ్పీ హైస్కూల్ నందు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చారి అధ్యక్షతన బహుమతుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల పోటీలలో చురుకుతనంగా ఉండాలని, సమాజానికి, మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థి ఉద్యమాలే కాకుండా విద్యార్థులకు ఆటల పోటీలు, సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు,ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కౌశిక్, వంశి, ఆల్బర్ట్, చరణ్, వినయ్, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు వెంటనే వ్యక్తి వేయాలి ఎస్ టి యు

ప్రజాభూమి పోరుమామి:



సిపిఎస్ , జిపిఎస్ పింఛను పథకాలు ఉద్యోగ, ఉపాధ్యాయులను తప్పు దారి పట్టించే పథకాలు అని ఆకలి మంటతో రోడ్డు ఎక్కితే వారి మీద గత ప్రభుత్వం అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి మానసిక క్షోభకు గురి చేసింది. అయితే తర్వాత ఏర్పడిన కూటమి ప్రభుత్వం సిపిఎస్ తదితర ఉద్యమాలలో ఉద్యోగ ఉపాధ్యాయులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు ఆదిశగా అడుగులు వేయకపోవడం చాలా బాధాకరం. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎస్ టి యు సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు. సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ భాగస్వామ్య నూతన పింఛను పథాకాల వల్ల సిపిఎస్ ఉద్యోగులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లితుంది. కావున ప్రభుత్వం వెంటనే పాత పింఛను అమలు చేసి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగు నింపాలని ఆకాంక్షించారు.

# 28న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 28వ తేదీ నిర్వహించినట్లు ఎంపీడీవో రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను సమావేశంలో చర్చిస్తామని చెప్పారు.

# సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు

ప్రజాభూమి, పులివెందుల




సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి లు విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధర్వంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే సీట్ బెల్ట్,హెల్మెట్ తప్పక ధరిం చాలన్నారు. అతి వేగం, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు ప్రతిరూపం వాసవి క్లబ్

ప్రజాభూమి, పులివెందుల




వాసవి క్లబ్ సామాజిక సేవలకు ప్రతిరూపమని క్లబ్ కోశాధికారి మిట్టా మహేశ్వర గుప్తా, తెలిపారు. ఈ సందర్భంగా పులివెందులలోని శ్రీ కన్యాకాపర మేశ్వరిదేవి ఆలయంలో వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం నిరుపే దలకు నిత్యావసరాలను అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో పేదలను గుర్తించడం, వారిని ఆదుకునే దిశగా సేవలందించడం క్లబ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. పులివెందుల పట్టణములో మూడు కుటుంబాలను నిరుపేదలుగా ఎంపిక చేశామన్నారు. వీరికి ఏడాది పొడవునా ప్రతినెల నిత్యవసర సరుకులను అందజేస్తామని ఆయన వెల్లడించారు. 1961 అక్టోబర్ ఒకటో తేదీన హైదరాబాదులో కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వాసవి క్లబ్ ను స్థాపించారన్నారు. మొదట 11 మంది సభ్యులతో ప్రారంభమైన వాసవి క్లబ్ 2008 డిసెంబరులో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 1800 క్లబ్ లు, అలాగే 93 వేల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా ను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవలకు అంకితమవుతామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో వాసవి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

## ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలి

## కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షురా లు ఎన్ డి విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన హా మీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి కూటమి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మి లా రెడ్డి ఆదేశాల మేరకు థాలీ భజావో కార్యక్రమంపేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్లేట్లు,స్పూన్లతో పెద్ద శబ్దం చే స్తూ మొద్దు నిద్రలో ఉన్న కూట మి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయ త్నాన్ని కాంగ్రెస్ నాయకులతో , కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తు న నిరసన కార్యక్రమం చేపట్టా రు. ఈ సందర్భంగా ఆమె విలేక రులతో మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం ఏర్పడి నేటికి 227 రోజులు. ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు,పథకాలను అమలు చేయ లేదన్నారు. కమిటీలతో, ప్రణా ళికలతో కాలయాపన చేస్తున్నా రన్నారు. బాబు షూరిటీ భవి ష్యత్తు గ్యారంటీ అని బాబు సూపర్ సిక్స్ పథకాలు అమ లు చేయకుండా మూలన పె ట్టారన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ. 3 వేల రూపా యలు నిరుద్యోగ భృతి, రెండు స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ. 15 వేలు ఇస్తా మని చెప్పి ఇప్పుడు ఆ ప్రస్తావన ఎత్తడం లేదన్నారు. మూడు ప్రతి రైతుకు ఏటా రూ. 20, వేలు ఆర్థిక సాయం, నాలుగు18-59 వయసు మధ్య గల మహిళలకు నెలకు రూ. 15 వందలరూపాయలు,ఐ దు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సూపర్ సిక్స్ లో కల్లా ఉచిత గ్యాస్ సిలిండర్ ఒకటి మాత్రం ఇచ్చారని అ న్నారు. కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వక పోవడంతో పేద విద్యార్థులు అర్థాంతరంగా చదువులకు దూరం అవుతున్నారని, సర్టీ ఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల ను వేధిస్తున్నాయని ఆమె మండిపడ్డారు మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే దాదాపు రూ. 4కోట్ల ఫీజు బకాయిలు కా లేజీలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలు మాత్రమే కాదు, రాష్ట్రంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు ,గత ప్రభుత్వం అమలు చేసిన కొన్ని పథకాలు అమలు చేయ డం తప్ప,కూటమి ప్రభుత్వం కొత్తగా ఒక్క పథకం కూడా అమలుచేయలేదు. కూటమి నేతలకు వచ్చిన సూచనలు, విన తులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్, జన వాణి రూపం లో జనసేనకు వచ్చిన వినత లు,ఆన్లైన్లో వచ్చిన సూచన లు అన్ని క్రోడీ కరించి ప్రజా మే నిఫెస్టో తయారుచేచాము అని చెప్పుకుంటున్నకూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని, లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూట మినేతలను డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు అఫ్జల్ ఖా న్,పిసిసి ప్రధాన కార్యదర్శి ప ఠాన్ మహమ్మద్ అలీ ఖాన్,ని యోజకవర్గ కోఆర్డినేటర్లు ధ్రువ కుమార్ రెడ్డిపులివెందుల, శివ మోహన్రెడ్డిజమ్మలమడుగు,ఇర్ఫాన్ భాషప్రొద్దుటూరు, అశోక్ రెడ్డికమలాపురం, అబ్దుల్ స త్తార్, మామిళ్ళ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ లబ్ధిదారులు సొంత ఖర్చులతో గృహ నిర్మాణాలు చేపట్టుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల



జగనన్న కాలనీలలో లబ్ధిదారులు తమ సొంత ఖర్చులతో గృహ నిర్మాణాలు చేపట్టుకోవాలని హౌసింగ్ డీఈ రమణారెడ్డి మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ లు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన జగనన్న కాలనీ పక్కా గృహాల నిర్మాణాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోమున్సి పల్ చైర్మన్ వరప్రసాద్,హౌసింగ్ డి. ఈ.రమణా రెడ్డి కలిసి జగనన్న హౌసింగ్ కాలని లో జరుగుతు న్న ఇంటి నిర్మాణాలపై వార్డు సచివాలయ సెక్రటరీ లతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ప్లాట్ నెంబరు 1 నుండి ప్లాట్ నెంబరు 4520 వరకు అలాగే ప్లాట్ నెంబరు 6144 నుండి ప్లాట్ నెంబరు 6976 వరకుగల ప్లాట్లను గతంలో గృహాలు నిర్మించేందుకు రాక్రీట్ సంస్థకు ఒప్పందం ఇవ్వడం జరిగిందని ,కానీ నిర్మాణ సంస్థ తో ఇంటి నిర్మాణ ఒప్పంద కాలపరిమితి పూర్తి కావడంతో పై తెలిపిన ప్లాట్ నెంబర్ల యజమానులు రాక్రీట్ సంస్థ ఇప్పటి వరకు నిర్మించగా మిగిలిన ఇంటి నిర్మాణ పనుల ను గృహ యజమానులు తమ స్వంత ఖర్చులతో ఇంటి నిర్మాణము పూర్తి చేసుకున్న తరువాత సదరు మొత్తమును ఇంటి యజమానులకు బ్యాంకు ఖాతా లో నగదు మొత్తమును జమ చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఆయుర్వేద మందులు, వైద్యం


## ఆయుర్వేద మందులతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు

## జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిర్వాహకులు ఆయుర్వేద వైద్యులు క్వారీ అబ్దుల్ సుహాన్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఆయుర్వేద మందులతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఆయుర్వేద మందులు ప్రతి పేదవాడికి అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేస్తున్నామని అందుకోసమే ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామంలో పురాతన మదరసాలు ఆయుర్వేద తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తు న్నామని జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మధురసానిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను,అభాగ్యులను, అనారోగ్యవంతులను, అక్కునకు చేర్చుకొని వారి ఆకలిని తీర్చి ఆదరించాలని దానధర్మాలు చేయడం వల్ల మృత్యువును సైతం జయించే శక్తి ఆ భగవంతుడు అల్లాహ్ ప్రసాదిస్తాడని అన్నారు, ప్రతినెల రెండవ శనివారం పేదలకు అందించే సహాయాన్ని కాస్త ఆలస్యం అయిందని నిరుపేదలు,అభాగ్యులు, పేదలు, అనాథలకు, మసీదులలో పనిచేసే ఇమామ్,మోజోన్లకు, పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో (అల్లా) భగవంతునిపై నమ్మకం ఉంచి పేదలకు దానం చేయడం ఆపదలో ఉన్న ఉన్నవారికి, ఆకలి గొన్నవారికి ఆహార అందించడం వల్ల ఆ భగవంతుని దయ కలిగి మృత్యువును సైతం జయించే శక్తిని అల్లా సంపాదిస్తారని ఆయుష్షు పెరిగి జీవిస్తారని దానధర్మాలు చేయడం ప్రతి ఒక్కరి జీవితంలో అలవాటు చేసుకోవాలని పేదలకు సాయం చేయడం వల్ల ఆస్తులు (ధన ధాన్యాలు) తరగవు అని ఆయన అన్నారు, అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆయుర్వేద మందులను అందజేశారు, చిన్ననాటి నుండే భగవంతుని ధ్యానం చేయడాన్ని తల్లిదండ్రులు విధిగా పిల్లలకు నేర్పించాలని అన్నారు, 1991 నుండి మద్రాస నిర్వహిస్తున్నామని మద్రాసాలో అనాధ బాల బాలికలకు ఆదరించి విద్యతో పాటు సత్ప్రవర్తన కలిగేలా విద్యను అభ్యసించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు, మండలంలోని ఇమాములు మౌజన్లు మత గురువులు షఫీ, ఉపాధ్యాయులు సుకుర్ మియా, పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బి. జయరామి రెడ్డి తెలిపారు. స్థానికకొర్రపాడు రోడ్డులోని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫార్ షూర్ నేపధ్యంలో చర్చ, క్విజ్ మరియు చిత్ర లేఖనము పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన, కళాశాల డీన్ ఆచార్య రమణయ్య, మెకానికల్ హెచ్ఓడి ఆచార్య జి. జయచంద్రా రెడ్డి, ఆచార్య సి. నాగరాజు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యం. వెంకట సౌజన్య మరియు ఆధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య బి. జయరామిరెడ్డి మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు నమోదు చేసుకొని ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా జీవితాంతం ఓటు హక్కును వినియోగించుకోవలెనని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని చెప్పారు.

# యూరియా కొరత తీర్చి రైతును ఆదుకోవాలి: సిపిఐ డిమాండ్

## గ్రోమోర్ షాపులో ఎరువులు, పురుగు మందులు నిల్వ ఉంచి రైతుకు పంపిణీ చేయాలి సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




రైతు జీవనశైలిలో నిత్యం అవసర మయ్యే యూరియా ఆరు రోజుల నుంచి లేక పోవడం చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, కేశవ, చెన్నయ్య పేర్కొన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో అధిక సంఖ్యలో రైతులు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని, అలాగే మానవునికి నిత్యం తినే ఆహారంలో ఉప్పు ఎంత అవసరమో, రైతుకు ఏ పంట వేసినా యూరియా అంత అవసరమన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న, సజ్జ, వరి, మిరప, టమోటా లాంటి పంటలకు సీజన్ టైములో వారంరోజుల నుండి ఒక్క షాపులో ఒక బస్తా యూరియా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పడుతున్నారని వారు మండిపడ్డారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని యూరియా కొరత తీర్చాలని, దానికి సహకారముగా నేటి కూటమి ప్రభుత్వం రైతులు పడుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు వారి పర్యవేక్షణలో ఉం డి, రైతన్న కంటతడి రాష్ట్రానికి, దేశానికి, మంచిది కాదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని యూరియా, ఫాస్పేట్, పురుగుమందులు రైతు కు అందుబాటులో తీసుకురావాలని, వారు కోరారు అలాగే ప్రతి ఎరువులు, పురుగులు మందులు అంగడిలో రైతు నుండి ఆధార్ కార్డు తీసుకొని 350 రూపాయలు బస్తా కు డబ్బుల తీసుకుంటున్నారు అదే గ్రోమోర్ అయితే 260 రూపాయలు అందువలన గ్రోమోర్ కంపెనీలో ఎక్కువ మోతాదుల్లో ఎరువులు నిల్వ ఉంచాలని వారు కోరారు లేనిపక్షంలో రైతులతో రాష్ట్ర ఉద్యమముగా ముందుకు తీసుకుపోతామని వారు కోరారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

## - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటే వజ్రాయుధమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ తెలిపారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం మన వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజా స్వామ్యంలో మనకిచ్చిన బలమైన ఆయుధం ఓటే నన్నారు. ఆ ఓటును మంచి నాయకులను పాలకులుగా నిలపెట్టేందుకు వినియోగిద్దామన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటును నమోదు చేసుకోవాలని దాసరి రవిశంకర్ తెలిపారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# పరిపాలన న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉమ్మడి అనంతపురం జిల్లా పరిపాలన న్యాయమూర్తి కే. శ్రీనివాస్ రెడ్డిని శనివారం అనంతపురంలో స్థానిక బార్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. న్యాయమూర్తులతో సమీక్ష సమావేశానికి హాజరైన పరిపాలన న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి ని అతిధి గృహంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సిద్దు, శ్రీనివాస్ రెడ్డి కలిశారు. గతంలో న్యాయస్థానాలు నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్యేక న్యాయమూర్తి, రెండవ తరగతి న్యాయమూర్తి న్యాయస్థానాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని మార్పు చేసేందుకు తీసుకున్న చర్యల్లో పరిపాల న్యాయమూర్తి ప్రముఖ పాత్ర పోషించారని న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ కు సంబంధించిన భవన సముదాయంలో రెండు, మూడవ అంతస్తులలో న్యాయస్థానాల నిర్వహణకు అటు సంబంధిత అధికారులను ఇటు ప్రభుత్వాన్ని ఒప్పించి న్యాయస్థానాల నిర్వహణకు అనుమతి తీసుకురావడంలో పరిపాలన న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి చేసిన కృషి పట్ల న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సంబంధిత భవన సముదాయాలను పరిశీలించేందుకు ఆహ్వానించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం రాలేకపోతున్నానని త్వరలోనే హిందూపురంలో పర్యటించి భవన సముదాయాలను పరిశీలిస్తానని పరిపాలన న్యాయమూర్తి తెలిపినట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు. న్యాయస్థానాల నిర్వహణకు ప్రత్యామ్నాయంగా భవన సముదాయాన్ని సమకూర్చడం పట్ల పరిపాల న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# ఓటు హక్కు ప్రజల వజ్రాయుధం

## -హిందూపురంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ, మానవహారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఓటు హక్కు ప్రజల చేతుల్లో వజ్రాయుధం లాంటిదని వివిధ శాఖల అధికారులు పేర్కొన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ శాఖ శనివారం హిందూపురం పట్టణం లో ర్యాలీ, మానవహారం వంటి కార్యక్రమాలు నిర్వహిం చారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో వివిధ శాఖ అధికారులతో పాటు బాలాజీ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ వివిధ కూడళ్ళ మీదుగా కొనసాగింది. అనంతరం అంబేద్కర్ సర్కిల్ లో మానవహారం నిర్మించి ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్, మునిసిపల్ కమీషనర్ సంఘం శ్రీనివాసులు, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి, సెరికల్చర్ ఏడి సురేష్ లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఓటు ద్వారా ప్రతి ఒక్కరికి హక్కు ఉందన్నారు. అలాగే 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుకోసం ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, ఎన్నికల, రెవెన్యూ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, విద్యార్థులు పాల్గొనారు.

# రక్తదానం చేసి ఆదుకున్న రక్తదాత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనీమియా వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నారు రక్తదాత. స్థానిక అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ కు కర్ణాటక రాష్ట్రం కుదుములకుంటకు చెందిన క్రమాన్ అనే మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం ఉన్నట్లు సమాచారం వచ్చింది. దీంతో ట్రస్టు నిర్వాహకులు ఎం డి ఎస్ అమన్ శనివారం రక్తదానం చేసి ఆ మహిళను ఆదుకున్నారు. 18వ సారి రక్తదానం చేసి ఆ మహిళ ఆదుకున్నట్లు ఆయన చెప్పారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకార అందిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసి మహిళ ను ప్రాణాపాయ స్థితి నుండి బయటపడేయడం పట్ల అమన్ ను స్థానికులు అభినందించారు.

# పరిటాల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

## టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్

ప్రజాభూమి, ముదిగుబ్బ



పరిటాల రవీంద్ర స్ఫూర్తి తో పలు సేవా కార్యక్రమాలు మండలంలో నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి తుమ్మల మనోహర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిటాల రవీంద్ర స్ఫూర్తితో, పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో రాబోయే రోజుల్లో మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా వడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్డు ఏర్పాటు చేసామన్నారు. పాతఊరిలో రవీంద్ర 20వ వర్ధంతిన సప్తమాంకాలు పౌరాణిక నాటక ప్రదర్శన, అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరి జయచంద్ర, డిస్ రామాంజినేయులు నరసింహులు, తుమ్మలసురేంద్ర, గొర్తి నంద, అబ్దుల్లా, దొరిగల్లు నరసింహ పాల్గొన్నారు.

# మానసిక దృఢత్వమే విద్యార్థినిలకు సరైన ఆయుధం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మానసిక దృఢత్వం కలిగి ఉండడమే విద్యార్థినుల ఆయుధమని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. పేర్కొన్నారు. శనివారం కళాశాల యన్.యస్. యస్, రెడ్ రిబ్బన్ క్లబ్, రాజనీతి శాస్త్ర విభాగూ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటే ప్రధాన ఆయుధమని, ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకొని దేశాభివృద్ధిలో పాటుపడాలని ఆకాంక్షించారు. అనంతరం ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.శ్రీలక్ష్మి, అధ్యాపకులు డా.యశోద, డా.సరస్వతి, డా.రవి నాయక్ ప్రసంగించారు. ఓటు యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ నిర్వహించారు. కాగా మహిళా విద్యార్థుల మానసిక దృఢత్వం కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బెంగళూరులోని జైన్ యూనివర్సిటీ సీనియర్ విద్యార్థిని, కౌన్సిలింగ్ వక్త వి. ధాత్రి హాజరై ప్రసంగించారు. అమ్మాయిలు ఒత్తిడిని జయించాలంటే మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ రంగనాయకులు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ అమరేష్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

## -మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి
## -ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనంతపురం నగరంలో విద్యార్థి మృతికి కారణమైన నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ ఎఫ్ ఐ) నాయకులు డిమాండ్ చేశారు. విద్యాసంస్థ వైఖరిని నిరసిస్తూ శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ, అనంతపురంలోని సోమలదొడ్డి వద్ద ఉన్న నారాయణ బాయ్స్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న టి.చరణ్ అనే విద్యార్థి కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టారని, దీంతో విద్యార్థి మనస్థాపానికి గురై మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థికి మరణానికి కారకులైన నారాయణ విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నాయని, దాన్ని అదుపు చేయడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి పట్టించు కోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులు ఫుల్ సౌకర్యాలు నిల్ అన్న తరహాలో ఉన్నాయన్నారు. ఫీజులు వసూలు చేసే దానిపై ఉన్న శ్రద్ధ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో లేదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ఇంటర్మీడియట్ బోర్డ్ పూర్తిగా కార్పొరేట్ కళాశాలకు అమ్ముడుపోయిందని ఆరోపించారు. ఇప్పటివరకు ఈ సంఘటనపై విద్యాశాఖ కమిషనర్ ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా నారాయణ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, చంద్రశేఖర్, మంజునాథ్, మూర్తి, నగేష్, బాలాజీ పాల్గొన్నారు.

# సెయింట్ అగస్టీన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కిడ్స్ ప్లే పార్క్ ను ప్రారంభించిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం





అనంతపురం నగరంలో సెయింట్ అగస్టీన్స్ (చర్చి స్కూల్ రామచంద్ర నగర్) ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన పిల్లల ఆట స్థలాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కిడ్స్ ప్లే పార్కు ఏర్పాటు చేయుటకు క్యాటరింగ్ శ్రీ రవికాంత్ రమణ ఆర్థిక సహాయం అందించడం ఎంత గొప్పదని ఈ సందర్భంగా ఎంపీ రమణని అభినందించారు. ఎంపీ మాట్లాడుతూ మంచిగా చదివి మంచి మార్కులతో స్కూలుకి తల్లిదండ్రులకి మన ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అంబిక ఫౌండేషన్ ద్వారా స్కూల్ పిల్లలకు ఏమి అవసరమైన తన వంతు కృషి చేస్తానని పిల్లలు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మన బిడ్డల భవిష్యత్తుకు మరిన్ని సౌకర్యాలు అందించడంలో ప్రతిసారీ ముందుండేందుకు తన వంతు కృషి చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో క్యాటరింగ్ రవికాంత్ రమణ, రఘురాం, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి, మంజునాథ్, రాజా బంధుకు, లవ్ కుమార్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్థిక సహకారం

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి ఎస్సీ కాలనీలో సూర్య ప్రకాష్ దంపతులకు అంగవైకల్యం కలిగిన ఇద్దరు పిల్లలు ఉన్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు నరాల బలహీనతతో ఇంటికే పరిమితమైపోయారు. పిల్లల కోసం సూర్య ప్రకాష్ అనేక ఆసుపత్రులను తిరిగినా ప్రయోజనం లేకపోయింది. అయితే లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండల కమిటీ చైర్మన్ రామానందన్ కు విషయం తెలిసింది. వెంటనే శనివారం సాయంత్రం దివ్యాంగుల ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. తక్షణ సాయం కింద పదివేల రూపాయలను దివ్యాంగుల తల్లిదండ్రులకు అందజేశారు. అవసరమైతే మరింత సాయాన్ని అందిస్తానని ఆ కుటుంబానికి చైర్మన్ రమానందన్ మాట ఇచ్చారు. ఆయన వెంట లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ఆదర్శవంత సేవలకు కలెక్టర్ కు గుర్తింపు

ప్రజాభూమి, అనంతపురము




2024వ సంవత్సరంలో ఎన్నికల నిర్వహణలో ఆదర్శప్రాయమైన, ఉత్తమ సేవలు అందించిన అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి., రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శనివారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం, 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం –2025 కార్యక్రమం నిర్వహించారు. 2024వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా అనంతపురం జిల్లాలో ఎన్నికలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి పారదర్శకతతో నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ ను "ఉత్తమ ఎన్నికల నిర్వహణ అవార్డు"కు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.

# ఓటర్లు చైతన్య పరచడమే ఓటరు దినోత్సవ లక్ష్యం.

## తహసిల్దార్ సౌజన్య లక్ష్మి.



ప్రజా భూమి, లేపాక్షి: ప్రతి ఓటరును చైతన్య పరచడమే జాతీయ ఓటర్ దినోత్సవ లక్ష్యం అని లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన లేపాక్షిలో అధికారులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను చైతన్యపరిచే విధంగా నినాదాలు చేశారు. అనంతరం నంది విగ్రహ ప్రాంగణంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహ మూర్తి, ఎంఈఓ నాగరాజు తదితరులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరి హక్కు అన్నారు. ఓటుతోనే నేతల తల రాతలు తిరిగి రాయవచ్చున్నారు. ఓటరు డబ్బుకు అమ్ముడు పోరాదన్నారు. ఓటు విలువలు ప్రతి ఒక్కరికి తెలియపరచేందుకే ఈ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ కుమార స్వామి రెడ్డి, లతోపాటు అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారుల అరెస్ట్ -మూడు కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాభూమి, రాప్తాడు :



రాప్తాడు సమీపంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న గంజాయి విక్రయదా రులను ఏడు మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని వారి వద్ద నుండి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని రూరల్ ఎస్ డి పి ఓ టి వెంకటే శులు ,సీఐ శ్రీహర్షలు తెలిపారు. శనివారంస్థానిక డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీ, సిఐలు మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలను, గంజాయిని పూర్తిగా అరికట్టాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో రాప్తాడు పోలీసులు గంజాయి ముఠా పై ప్రత్యేక నిగా నిగా ఉంచామని శనివారం మండల పరిధిలోని ప్రసన్న పల్లి రైల్వే గేట్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న పూల సునీల్ ,మండ్ల కుల్లాయప్ప ,పోకల విజయ్ కుమార్ అను ముద్దాయిలు ఎర్రగుంట చంద్రకాంత్ రెడ్డి ,బండార శివప్రసాద్ ,గొల్ల క్రాంతి కుమార్, బెస్త భాను ప్రకాష్ లకు గంజాయిని విక్రయిస్తు గుంపులుగా ఉండగా ఏడు మంది ముద్దాలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు .ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని అధికారులు అభినందించారు

# ఉత్తమ ఎన్నికల నిర్వహణకు పురస్కారాన్ని అందుకున్న అనంత జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, అనంతపురము



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన 2024 ఎన్నికల సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికలను అత్యంత పారదర్శకతతో నిర్వహించిన నేపథ్యంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ కు ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా ప్రశంసా పత్రం లభించింది. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు ఎస్పీని "ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారం" కు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో శనివారం విజయవాడ తుమ్మల కళాక్షేత్రంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్– ఏ.పి. డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉత్తమ ఎన్నికల నిర్వహణ పురస్కారాన్ని అందుకున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677